నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 27 అక్టోబర్ 2023 : పేజీలు 12

## కరువుపై ప్రభుత్వ చర్యలు శూన్యం


మాట్లాడుతున్న ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

- కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి
- చలో మైదుకూరు ర్యాలీని విజయవంతం చేయండి

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే జగన్ ప్రభుత్వం ఏమీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, కరువు నివారణ చర్యలు శూన్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన విలేకరులతోమాట్లాడుతూ జూన్ 1 నుండి నేటివరకు 71960 మిల్లీమీటర్ల వర్ష పాతంకు గాను 504 మిల్లీ మీటర్ల వర్షపాతం పడిందన్నారు. 8జిల్లాల్లో మాత్రమేసాధారణవర్షపాతం నమోదు కాగా18జిల్లాల్లోతక్కువ వర్షపాతం నమోదైంద న్నారు. 669 మండలాలకు గాను

మిగతా 2లో

# పేద ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య రక్ష

మళ్ళీ వైఎస్ఆర్సీపీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు యధాతదం ➤ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి



రాష్ట్రంలోని పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకే జగనన్న ఆరోగ్య రక్ష ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి అన్నారు. సిద్దవటం మండలం లోని బొగ్గిడివారిపల్లె గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జేడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు వైద్య శిబిరాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టి ప్రజల కోసం కృషి చేస్తున్నారన్నారు. పైసా ఖర్చు లేకుండానే ఇంటివద్దనే వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆరోగ్య సురక్ష అన్నారు.

మిగతా 2లో

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను పొందేందుకు గతంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పది కాలాల పాటు మంచి ముఖ్యమంత్రిగా కొనసాగేలా మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష అనేది ఒక బృహత్తరమైన కార్యక్రమన్నారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మంచి వైద్యం అందించి మందులను ఉచితంగా ఇస్తున్నారన్నారు. మరలా ఏదైనా అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు పంపడం జరగుంతుదన్నారు. పేదల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి భారత దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది వైఎస్ జగన్మోహన్ రెడ్డినే అన్నారు. ఆయన ఎన్నో మంచి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి పథకంలో కూడా ఎలాంటి అవినీతి లేకుండా, 'దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా బటన్ నొక్కితే వారి ఖాతాల్లో జమ అవుతుందన్నారు. పేదప్రజలకుఅండగాఉండటంముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలక్ష్యమన్నారు. ప్రతిపక్షనాయకులు అభివృద్ధి జరగలేదంటూ అనుచిత వ్యాక్యలు చేస్తున్నారన్నారు. నాడు- నేడు



## ఈవిఎంల ,ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు ఎఫ్ఎల్సి ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా పటిష్టంగా నిర్వహించాలి




మిగతా 2లో

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ఎఫ్ఎల్సి ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రాయచోటి మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న గోడౌన్లో భద్రపరచబడిన ఈవీఎంలను, అక్కడ జరుగుతున్న ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈవిఎం ఎఫ్ఎల్సీ ప్రక్రియ ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం 6:30 వరకు కొనసాగుతున్నట్లు డ్వామా పిడి ఈవీఎంల జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఎం.సి. మద్దిలేటి కలెక్టరుకు వివరించారు. ఎఫ్ఎల్సి ప్రక్రియకు హాజరవుతున్న సిబ్బంది, బెల్ ఇంజనీర్లు, పొలిటికల్ పార్టీల హాజరు పట్టికలు, నిర్దేశించిన అనెక్సర్లు 3, 5, 11, 12, 13, 14 లను,అక్కడిఏర్పాట్లను కలెక్టరు పరిశీలిం చడం జరిగింది. అనంతరం ఈవిఎంల పనితీరును, వాటిని తనిఖీ చేస్తున్న వివరాలను అక్కడి బెల్ ఇంజనీర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న రాజకీయ పార్టీల ప్రతి నిధులతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేసి పలు సూచనలు చేశారు. అలాగే ఈవిఎం గోడౌన్ ను పరిశీలిం చారు. నిర్వహిస్తున్నవిజిటర్స్‌రిజిష్టర్,భద్రతఏర్పాట్లు తది తరాలను పరిశీలించారు. ఎఫ్ఎల్సీ హాల్ వద్ద ఏర్పాటు చేసినవైద్య శిబిరాన్నిపరిశీలించారు. అవసరమైన మందులన్నీ

## మంచి పాలనకు జగనన్న నిదర్శనం

ప్రతి కుటుంబానికి ప్రయోజనం ➤ సచివాలయంప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాచమల్లు..

**రాజుపాలెం మేజర్‌న్యూస్ :** ఏ కష్టాలు ఇబ్బందులు పడకుండా అందుబాటులో పరిపాలన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకాలు జగనన్న మంచి పాలనకు నిదర్శనంగా నిలుస్తాయని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం రాజుపాళెం మండలం టంగుటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు ఈ భవనాన్ని ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ 40 లక్షల తో నిర్మించారు. ముందుగా ఎమ్మెల్యే రాచమల్లుకు మండల వైసీపీ యువ నాయకుడు ముడియం గౌతంరెడ్డి స్వాగతం పలికారు ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ



మిగతా 2లో

# మంచి పాలనకు జగనన్న నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని శాఖలను ఒక తాటిపైకి తీసుకువచ్చి గ్రామంలోనే సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజలకు మంచి పరిపాలన సౌలభ్యం కలిగేటట్లుగా ముఖ్యమంత్రి ఈ ఏర్పాట్లను చేశారన్నారు ప్రస్తుతం సచివాలయాల ద్వారానే అన్ని రకాల సేవలను పొందేందుకు మార్గం సుగమయిందన్నారు ఈ జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రయోజనం చేకూర్చారన్నారు అది కూడారాజకీయాలకు అతీతంగా ప్రజలకు పథకాలు అందించమన్నారు ఇంటి వద్దకే పెన్షన్ ప్రభుత్వ పాఠశాలల్లో మారిన రూపురేఖలు ఎలాంటి అవినీతి జరగకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల సొమ్మును చెల్లించడం రైతుకు అందిన ప్రయోజనాలు ఈ మార్పులన్నీ ప్రజలు గమనించాలన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజని కుమారి ఎంపీపీ సాత్రి సలోమి మండల ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ తిమ్మా బాబు మండల వైకాపా అధ్యక్షులు రాజారాం రెడ్డి మండల సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి ఎంపీడీవో వెంకటరెడ్డి పి ఆర్ డి ఈ మల్లేశ్వర్ రెడ్డి ఏఈ శివరామయ్య గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## నిజం గెలవాలి కార్యక్రమంలో షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనా యించి అరెస్టు చేసిన విషయం విధితమే.ఇందుకు నిరసనగా ఆయన సతీమణి నారా భువనే శ్వరి నిజం గెలవాలి అనే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టి,అధికార పార్టీ చేస్తున్న ఆగడాలను ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. ఇందులో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం,తొట్టంబేడులో నిజం గెలవాలి కార్యక్రమం నిర్వహించారు.ఈ నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు,టిడిపి నాయకులు షాజహాన్ బాషా తమ అధినేత చంద్రబాబు నాయుడుకి మద్ధతుగా నారా భువనేశ్వరిని కలిసి తన సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని,మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి భువనేశ్వరికి అండగా నిలుస్తున్నారు.చంద్రబాబు నాయుడు విలువలు,నిజాయితీ రాజకీయాలకు మారుపేరుగా నిలిచాడని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ప్రార్థనలు ఫలించి త్వరలోనే చంద్రబాబు తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెడతారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో షాజహాన్ బాషాతో పాటు మదనపల్లెకు చెందిన సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,బాలుస్వామి ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలు చైతన్యవంతులు కావాలి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్** : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఒక్క వ్యాధికి కు వైద్యం అందిస్తూ, సామాన్య ప్రజలకు కూడా మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతుందని, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్ రెడ్డి గురువారం నగర ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సీజన్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా చిన్న పాటి జ్వరం ఉన్నా కూడా రక్త పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమని మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రి పై ఉన్న చిన్నచూపులు విడనాడి అందరూ చైతన్యవంతులు కావాలన్నారు అందుకు ఆయన ఆచరిస్తూ సామాన్యవ్యక్తి వలె రక్త పరీక్షకు నమూనాలు ఇవ్వడాన్ని అక్కడి వచ్చిన ప్రజలు చూసిఆశ్చర్యంవ్యక్తంచేశారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఆలీ, వైఎస్ఆర్సిపి నాయకుడు డేవిడ్ ,మున్సిపల్ కార్యాలయ ఆర్వో గంగిరెడ్డి పాల్గొన్నారు.

# కరువుపై ప్రభుత్వ చర్యలు శూన్యం

449 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. 40 శాతం సాగుభూమిలో ఖరీఫ్ లో పంటలు వేయలేదని, మిగతా 60 శాతం సాగుభూమిలో పంటలు ఎండిపోతున్నాయని, ఉపాధి లేక ప్రజలు వలసబాట పట్టారని చెప్పారు. అలాగే పశుగ్రాసం కొరత ఏర్పడిందన్నారు. ప్రత్యామ్నయ పంటల ప్రణాళిక అమలు కావడం లేదన్నారు. వీటికి తోడు విద్యుత్ కోతలు విధించడంశోచనీయమన్నారు.కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలోనే కరువు ప్రాంతాలను ప్రకటించిందన్నారు. కేంద్ర బృందాలు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాయి, కానీ దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు కరువు మండలాలనే ప్రకటించలేదని తులసిరెడ్డి వాపోయారు.

**కాంగ్రెస్ డిమాండ్లు..**కరువు మండలాలను వెంటనే ప్రకటించాలి,ప్రత్యామ్నయ పంటల ప్రణాళికను అమలుచేయాలి,విద్యుత్ కోతలు నివారించాలి, ఉపాధి పనులు పెద్ద ఎత్తున చేపట్టి వలసలు నివారించాలి, పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించాలి, పశుగ్రాసం సరఫరా చేయాలి ,అన్ని పంటలకు సమగ్ర భీమా పథకాన్ని అమలు చేయాలి ,వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి ,కొత్తగా వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలి ,శుక్రవారం మైదుకూరులో రైతాంగ సమస్యలపై ఛలోమైదుకూరుర్యాలీ,సభకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనిర్వహించనున్నట్లుతులసిరెడ్డి తెలి పారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని,కుంభకర్ణుడిగా నిద్రపో తున్న జగన్ ప్రభుత్వాన్నితట్టిలేపాలనితులసిరెడ్డి పిలుపునిచ్చారు

# పేద ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య రక్ష

కింద గ్రామాల్లోని పాఠశాలలు అభివృద్ధి జరగలేదా? అని ప్రతిపక్ష నేతలను సూటిగా ప్రశ్నించారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చి కొత్త భవనాలను నిర్మించలేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం వైద్యుల వద్ద చూపించుకున్న వారికి మందులను వారు అందజేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాధవరం-2 గ్రామ సచివాలయం పరిదిలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్‌విలేజ్‌క్లీనిక్‌ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సీపీమండలకన్వీనర్ నీల కంఠారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లెసుబ్బరామిరెడ్డి, వైస్ ఎంపిపి నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ జి. చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ పులిచంద్రకళ, ఉప సర్పంచ్ గునుగుంట్ల ఎల్లారెడ్డి, మాధవరం-1 సర్పంచ్ జానకిరామయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, కోఆప్షన్- సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్,పార్టీ నాయకులు,శోభన్‌రెడ్డి,సుధారా యుడు, సుధాకర్, శివరామిరెడ్డి, వావిళ్ల శ్రీనివా సులరెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి, బండినాగమునిరెడ్డి, మాజీసర్పంచ్ సుబ్బారెడ్డి,రోశిరెడ్డి, మండల ప్రత్యే కాధికారి ప్రభాకర్ రెడ్డి, తహసీల్దారు లక్ష్మీదేవి, ఎంపీడీఓ జవహర్‌బాబు,ఎంఈఓ శంకరయ్య, మరికొం దరు అధికారులు,గ్రామకార్యదర్శులుప్రసాద్‌రెడ్డి,సు జాత,వైద్యులు,వైద్యసిబ్బంది,సచివాలయ ఉద్యో గులు, అంగన్వాడీవర్కర్లు,వాలంటీర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## ఈవిఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అన్నమయ్య జిల్లాలో ఎఫ్ఎల్సి ప్రక్రియ నిబంధనల మేరకు పక్కగా నిర్వహించాలని ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వరాదని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, డ్వామా పీడీ మరియు ఈవీఎంల జిల్లా ప్రత్యేక అధికారి ఎం.సి. మద్దిలేటి, తాసిల్దార్ ప్రేమ ంత కుమార్, మున్సిపల్ కమిషనర్ గంగప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బెల్ ఇంజనీర్లు, భద్రతా సిబ్బంది, విధులు కేటాయించబడిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంకర వేసారు, రోడ్డు వేయడం మరిచారు,



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని పాత రైల్వే గేట్ నుండి కొత్త రైల్వే గేట్ వరకు రోడ్డు నిర్మాణం చేయడానికి కంకర పరిచారు ,లేదా రోడ్డు వేయడం మరిచారు. పదునైన కంకర రోడ్డుపై పరచడంతో వాహన దారులకు, పాదచారులకు స్కూల్ కు విద్యార్థులు, స్కూల్ కు ఈ దారిలో వెళ్లాలంటే నరకం కనబడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేయించమని ప్రజాప్రతినిధులు ఎన్నిసార్లువేడుకున్నారోడ్డు నిర్మాణం పూర్తి చేయడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ రోడ్డు ను గమనించిఆదుకోండిఅని స్థానిక లు కోరుతున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి సి హెచ్ వెంకట సుబ్బయ్య,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ లు అన్నారు.కనపర్తి గ్రామంలో సర్పంచ్ నారాయణమ్మ,ఎంపీటీసీ రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడవలేనివారు, వృద్ధులు,దీర్ఘకాలీక వ్యాధులతో బాధపడుతున్న వారికి మంచి వైద్య సదుపాయం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రజల వద్దకే ప్రభుత్వం అన్న నినాదంతో ప్రజల వద్దకే వెళ్లి అక్కడే వైద్య సేవలు అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఆరోగ్య సిబ్బంది,గృహ సారధులు, వాలంటీర్లు,అందరూ సమన్వయంతో గ్రామంలోని ప్రతి ఇంటికి వైద్యం అందాలనిప్రభుత్వం ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. సురక్షలో భాగంగా అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్లను ఒకే చోటికి తీసుకురావడం జరిగిందని దీని ద్వారా ప్రతి ఒక్కరికి సులభంగా వైద్య సదుపాయం అందేలా చూడడం జరిగిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో నేడు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాళ్లను వారు పరిశీలించారు.ఈ వైద్య శిబిరంలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది.కొంత మందికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో 400 మందికి డాక్టర్ బి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యాప్తంగా 8 సచివాలయాల పరిధిలో మొత్తం 3,2,58మందికి వైద్య సేవలు అందిం చడంతో పాటు వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి అలాగే మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఆరోగ్యశ్రీ ద్వారా ఇతర ఆసుపత్రులకు పంపించడం జరిగిం దని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వాలంటీర్లకు,గ్రామ సచివాలయ సిబ్బందికి, గృహ సారధులకు, సర్పంచులకు,జడ్పిటిసి, ఎంపిటీసీలకు,ప్రజా ప్రతినిధులకు,అందరికీ పేరుపేరునాధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్ర మంలో వైసీపీ మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్ ఆర్ చిన్నా,మండల జేసీసీ కన్వీనర్ ఎర్రసాని నిరంజన్ రెడ్డి,వైసీపీ నాయకులు టి.ఎన్.చంద్రా రెడ్డి,అధికారులు తహసీల్దార్ అలీఖాన్,ఎంపీడీవోసుబ్రహ్మణ్యం శర్మ, వైద్యాధికారులు డాక్టర్ బి.చెన్నారెడ్డి,డాక్టర్ వంశీకృష్ణ, వైద్య సిబ్బంది,అంగన్వాడీ వర్కర్లు,ప్రజలు పాల్గొన్నారు.



# కేశవ అయ్యంగార్ పరాశరన్‌కు చిత్రరాజం బహూకరణ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** సేవ్ గర్ల్ చైల్డ్ ప్రోగ్రాం లో భాగంగా స్త్రీ సమాజ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి చేస్తారని అలాంటి స్త్రీల పై జరిగే అఘాయిత్యాలు ఆగాలంటే "స్త్రీ లను చదవడం", భ్రూణ హత్యలు జరుగుతున్న నేపథ్యంలో అమ్మలేకపోతే సమాజం అనాథగ మారుతుందనే సామాజిక బాధ్యతతో ఎన్నో అవగాహన కార్యక్రమములు భాగంగా 1958 లో సుప్రీంకోర్టులో తన న్యాయ ప్రాక్టీసును ప్రారంభించి, రెండు పర్యాయాలు భారత అటార్నీ జనరల్‌గా పనిచేసి, హిందూ పవిత్ర గ్రంథాలను ఔపోసన పట్టిన పండితుడు. తనకున్న పరిజ్ఞానాన్ని అయోధ్య వాదనల్లో వినిపించగా, రాజ్యసభ సభ్యుడిగా 2014 లో జాతీయ న్యాయ నియామక కమిషన్‌ను సమర్థించి. ఆరు దశాబ్దాలుగా తన కెరీర్‌లో శబరిమల కేసులో, శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం గురించి సుప్రీంకోర్టులో తన వాదనను వినిపించి, సేతుసముద్రం ప్రాజెక్ట్ కేసులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాదించి ఈయన రాముడి కాలంలోనే సముద్రంలో బ్రిడ్జి నిర్మాణం జరిగిందని తన వాదనను వినిపించిన కేశవ అయ్యంగార్ పరాశరన్ నూట నలభై ఏళ్లుగా నలుగుతున్న చారిత్రక అయోధ్య కేసు పరిష్కారానికి ఈయన వాదనలు వినిపించాడు. సుప్రీంకోర్టులో 40 రోజుల పాటు జరిగినవిచారణలో ప్రతిరోజు ఈయన పాల్గొన్నాడు. ఈ కేసును సుప్రీంకోర్టు 2019 నవంబరు 9 న అయోధ్య తీర్పు రామ్ లల్లా విరాజ్మన్ అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ఈయన ముఖ్య పాత్ర పోషించాడు. అటువంటి ఉద్దండ పండితుడు అయిన వారి కార్యాలయంలో సేవ్ గర్ల్ చైల్డ్ ప్రోగ్రాం లో భాగంగా కలిసి వారి చిత్ర రాజమును కలిసి, సేవ్ గర్ల్ చైల్డ్ ప్రాజెక్ట్ పలువురు తెలిసేలా చేసి సమాజంలో మార్పుకు కృషిచేయాలని సేవ్ గర్ల్ చైల్డ్ ప్రాజెక్ట్ లో బాగంగా తుపాకుల రామాంజనేయ రెడ్డి (మహేష్) అందించినారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాఘవన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ముఖ్య సలహాదరుగా ఉన్నారు. సేవ్ గర్ల్ చైల్డ్ ప్రాజెక్ట్ గౌరవ సలహాదారులు సాదు పద్మ భూషణ్, సభ్యులు నారాయణ స్టిక్కర్ షాప్, ఆర్టిస్ట్ కుమారి ప్రసన్న ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇ-సేవ..మీ సేవ అని చాటిచెప్పిన చంద్రబాబు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** ఇ-సేవ మీ సేవ అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చాటిచెప్పారని నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేది కమ్ సుదర్శన్ పేర్కొన్నారు. తెలుగురాష్ట్రప్రజలకు అన్నిరకాల సేవలు ఒకేచోట అందుబాటులో వుండాలనే సదుద్దేశ్యంతో ఇ-సేవ వ్యవస్థను ప్రారంభించి, దీని ద్వారా దాదాపు 376 రకాల సేవలను రాష్ట్రప్రజల సౌకర్యార్థం వారికి జారీ చేసే అన్నిరకాల సర్టిఫికెట్లు అధికారికంగా ఆమోదించేలా గుర్తింపుతెచ్చి, ఇ-సేవ ద్వారా వందలాదిమంది నిరుద్యోగయువతకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధి కల్పించడమే కాకుండా ఏటా4వేలకోట్ల రూపాయిలు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదా యాన్ని సృష్టించిన చంద్రబాబునాయుడుని అక్ర మకేసులో ఇరికించి రాజమండ్రి కేంద్రకారాగా రంలో నిర్భంధిoచిన ముఖ్యమంత్రి వైఎస్.జగ న్మోహన్ రెడ్డి ఉన్మాదానికి నిదర్శనమన్నారు. ఈ విషయమై పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా చేపట్టిన నిరసనదీక్షలలో భాగంగా గురువారం 47వరోజుస్థానికవైయమ్ఆర్‌కాలనీ నందు తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో నెలకొల్పిన ఇ-సేవ కేంద్రం వద్ద మన నాయకుడు నారా చంద్ర బాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా బయటకు రావాలని బాబు తోనే మేము అంటూ ప్లకార్డులు(ప్రకటనా పత్రాలు) పట్టుకుని ఆయనకు సంఘీభావంతెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశంపార్టీలీగల్‌సెల్‌రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్ప యాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీకార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శికూన పురి రాము నాయుడు, కడప పార్లమెం టరీ ఎస్సీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లి కార్జున,కడప పార్లమెంటరీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.ఎస్.సుబ్బరాజు, నందమూరి యువసేవా సమితి కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, పాల్గొన్నారు.

# దళితులు అధికార పదవులకు అర్హులు కారా.. కానివ్వరా



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నందు మాలమహానాడు ఐక్యవేదిక జిల్లా కార్యాలయము నందు జిల్లా సమావేశము జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, రాయలసీమ రీజనల కన్వీనర్ చీకటిపల్లి రామాంజులు చిత్తూరు ఉమ్మడి జిల్లాల ప్రధానకార్యదర్శి గుంతాటి మురళి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పాటూరు దామోదరం, మహిళా అధ్యక్షులు రెడ్డెమ్మ, పీలేరు మండల నాయకులు పాటూరు నాగరాజా,పాటూరు నారాయణ, భాను ప్రకాష్ తదితరులు పాల్గిన్నారు.ఈ సందర్భంగా గుర్రం నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు దాటినా ఆనాటి నిండి ఈ నాటి వరకు బహుజనులు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నోచుకోక అలాగే ఉన్నారు. వీరిలో ఎటువంటి బలమైన మార్పులు రాలేదు, రానివ్వలేదు. కేవలం కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమైన అధికార పదవులు వేరొకరికి అందనివ్వలేదు. ఆ విధంగా ప్రయత్నించినా ప్రాణాలు పోగొట్టుకోవడం తప్ప సాధించింది ఏమి లేదు. ఎన్నికలలో దళితులకు పథకాలు ఇస్తారే తప్ప పదవులు ఇస్తామని ప్రకటించరు. పథకాలతో ఎవ్వరూ అభి వృద్ధి కాలేరని, వారికి తెలుసు అందుకనే పథకా లతో ప్రభుత్వాలను స్థాపిస్తూ, ప్రజలను, దళితులను పాలిస్తూ, ప్రజలను ప్రజాదనాన్ని దోచుకుంటు న్నారు. ఇప్పటికీ దళిత బహుజనులు నాయకులు కాలేకపోతున్నారు. ఇకనైనా దళిత బహిజనులు ఏకతాటిపై పోరాడి అంబేద్కర్ అందిoచిన రాజ్యాంగం ప్రకారం నాయకత్వం, రాజ్యాధికార పదవులను సాధిద్దామని పిలుపునిచ్చారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మన గళాన్ని, దళితుల ఓటు బలాన్ని వియోగించి మన హక్కుల సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు

# ఎస్ఆర్ఐటి కళాశాలలో గెస్ట్ లెక్చర్

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సాయి రాజేశ్వరి ఇన్సుట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజ నీరింగ్ కళాశాలలో గురువారం రోజు నిట్ -వరంగల్ ప్రొఫెసర్ టి . వినయ్ కుమార్ చే 1,3 ఇయర్ ఇ ఇ ఇ బి.టెక్ విద్యార్థులకు కంట్రోల్ ఆఫ్ ఎలక్ట్రిక్ మోటార్, డ్రైవ్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్ అప్లికేషన్ అనే అంశము పైన గెస్ట్ లెక్చర్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భముగా ఈఈఈ హెచ్ఓడిడాక్టర్ఏ.వేంకటేశ్వర రెడ్డిమాట్లాడుతూ ఈ గెస్ట్ లెక్చర్ వల్ల విద్యార్థులకు ఎన్నో ముఖ్యమైన విషయాలు తెల్పుకోగలిగారు, అని అన్నారు. చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరే కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూఇలాంటిగెస్ట్ లెక్చర్లను సద్వినియోగం చేసుకో వలసిందిగా కోరారు.



# సబ్సిడీ పివిసి పైపుల కొరకు దరఖాస్తు చేసుకోండి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పాడా ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతాంగానికి సబ్సిడీలో పీవీసీ పైపులు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని పాడా అధికారులు పిలుపునిచ్చారు. వీటికి సంబంధించినటువంటి వివరాలు తెలియజేస్తూ ప్రభుత్వం నిర్ణయించిన పరిధిలోగల పైపులకు సబ్సిడీ పోను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు డిడి కట్టి అక్టోబర్ 26 నుండి 31 లోపు పాడా కార్యాలయంలో అందించాలని వీటితోపాటు భూమి పాసుబుక్ జిరాక్స్, కొత్తగా తీసిన 1బి, ఆధార్ జిరాక్స్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్, మోటారు కరెంట్ బిల్లు, కుల ధ్రువీకరణపత్రంపాస్పోర్ట్‌సైజ్‌ఫోటోలతోకలిపినఅప్లికేషన్ పత్రాన్ని అందించాలన్నారు.రైతంగం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ యాప్ పై అవగాహన పొందండి



ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పిస్తున్న స్పెషలాఫీసర్ సందప్ప

**తంబళ్లపల్లి,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ యాప్ పై అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ మండల స్పెషలాఫీసర్ సందప్ప సూచించారు. గురువారం చేలూరి వాండ్లపల్లి సచివాలయంలో అధికారులకు ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ యాప్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనిసచివాలయాలపరిధిలోనిప్రతిఇంటినిసర్వే చేసి ఆరోగ్యశ్రీ కార్డునుయాప్‌ద్వారారిజిస్ట్రేషన్ తప్పక చేయించాలని ఆదేశిం చారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి వైద్య సేవలు అందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాల లో ఆపరేషన్లకు ఎంపికైనరోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత ఆపరేషన్లకు ప్రభుత్వ సంకల్పం నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.జగనన్నఆరోగ్యసురక్షవిజయవంతంచేసినవైద్య సిబ్బంది, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో సురేంద్రనాథ్, కార్యదర్శి సోమశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11 మంది జూదరులు అరెస్టు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** 11 మంది జూదరులను అరెస్టు చేసినట్లు సిఐ చాంద్ బాషా తెలిపారు. గురువారం అందిన సమాచారం మేరకు ఎస్సై తిరుపాల్ నాయక్ మరియు సిబ్బంది రామిరెడ్డిపల్లి గ్రామంలో జూదం ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. అనంతరం వారి వద్ద ఉన్న రూ. 21,300 ల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు. సిఐ చాంద్ బాషామాట్లాడుతూఅసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించే ప్రసక్తే లేదని, అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నాటుసారా, మట్కా, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై నిఘా ఉంచినట్లు సిఐ తెలిపారు.

## ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోండి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ ద్వారా అందిస్తున్న కార్గో పార్సెల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జమ్మలమడుగు డిపో మేనేజర్ పి.వి. ప్రవీణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆయన డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా డోర్ డెలివరీ సేవలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార మాసోత్సవాల కార్యక్రమం డిపో నందు నిర్వహించినారు.రాష్ట్ర వ్యాప్తంగా పార్సిల్ ను ఆర్టీసీ ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు ఆర్టీసీ కార్గో ద్వారా ఎనవలప్ కవర్ నుండి 50 కేజీలు మనకు పార్సెల్ డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. డిపో పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించడంపై అవగాహన

**చిన్నమండెం మేజర్ న్యూస్ :** 20 రోజులుగా జిల్లా పోలీసు ఉన్నతాధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నటువంటి, హెల్మెట్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు దేవపట్ల క్రాస్ వద్ద ప్రజలకు హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగినది.గతంతో పోలిస్తే ఈ హైవేపై హెల్మెట్ ధరించే వారి సంఖ్య పెరగడం ఆనందదాయకం , మా ప్రయత్నాలలో కొంత మేరకు ప్రజలు అర్థం చేసుకోవడం వలన మాత్రమే ఈ హెల్మెట్ ధరించడం పెరిగినది అనుకుంటున్నాము



# పంట నమోదులో అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు

ఖరీఫ్ ఈ క్రాప్ ఆర్.బి.కె లలో ప్రదర్శన - సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి





**కమలాపురం మేజర్ న్యూస్ :** పంటల మోదులో ఏవైనా రైతుల పేర్లు సర్వే నెంబరు విస్తీర్ణం వివరాల నమోదులో ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే సరి చేసుకోవచ్చని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు ఈనెల 29 లోగా ఈ సవరణలు చేయించుకోవాలన్నారు అలాగే ఇదివరకే సిద్ధం చేసిన ఖరీఫ్ ఈక్రాప్ పంట నమోదు రైతుల జాబితాను సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు పంట నమోదు సవరణల అనంతరం తుది జాబితాను నవంబర్ 1న రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా రైతులు తెలియజేయాలని తెలిపారు 2023 ఈ పంట నమోదు గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవసాయ సహాయకుల ధ్రువీకరణ 100 శాతం పూర్తయింది అన్నారు అలాగే ఈ కేవైసీ నమోదు 99.24 శాతం పూర్తయినట్లు తెలిపారు అన్ని రకాల పంటల సాగు విస్తీర్ణం2280.17 ఎకరాల్లో పంట నమోదు చేయడం జరిగిందన్నారు**ఈ క్రాపు పై గంగవరంలో గ్రామసభ :** మండల పరిధిలోని టీ చదిపిరాళ్ల గంగవరం రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ 2023 ఈక్రాప్ అర్హులైన రైతుల జాబితాను ప్రదర్శించి గ్రామసభను గురువారం మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి నిర్వహించారు ఈ పంట నమోదులో ఏవైనా సవరణలు పేరు తప్పులు విస్తీర్ణం సర్వే నెంబర్లు తప్పులు ఉంటే ఈనెల 26 నుంచి 29వ తేదీ వరకు జరిగే గ్రీవెన్స్ లో రైతులు తెలుపు కోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ సర్పంచ్ పి నాగేశ్వర్ రెడ్డి గ్రామ రెవిన్యూ అధికారి వ్యవసాయ సహాయకులు మమత వెంకటకృష్ణ లాలిత్య వ్యవసాయ విస్తీర్ణ అధికారి దస్తగిరి రైతులు పాల్గొన్నారు

## సొమ్ము ఒకడిది సోకు మరొకరిది అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి తమ పథకాలుగా చెప్పుకుంటుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు. ఈ సందర్భంగా ఉట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజనకు జగనన్న కాలనీ గాను, ఆయుష్మాన్ భారత్ కు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ గాను, ఇలా అనేక పథకాలకు పేర్లు మార్చుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపుకుంటు%శీ%దన్నాడు. నీటి కుళాయిలు, ఎల్ఈడి బల్బులు, సిమెంట్ రోడ్లు, కరెంటు స్తంభాలు, మధ్యాహ్నం భోజన పథకం, గర్భిణీ స్త్రీలకు ఇచ్చేటువంటి పౌష్టికాహారం, మొదలు అనేక సంక్షేమ పథకాలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో నడుస్తున్నవని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వాటి పేర్లు మార్చకుండా యధావిధిగానే ఈ రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. సొమ్ము ఒకడిది సోకు మరొకరిది అన్న చందంగా ఈ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలి ఉందన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరి మార్చుకొని ప్రజలకు కేంద్రం ఇస్తున్నటువంటి నిధులన్నీ ఉన్నది ఉన్నట్టుగా ప్రజలకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నాగేంద్ర, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణాచారి, మాజీ మండల అధ్యక్షుడు పండరి, మండల ప్రధాన కార్యదర్శి జయరాం, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పీ రయ్యు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం



**రామాపురం మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే సిఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీడీవో హైదరాలి లు అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీలో గురువారం సర్పంచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో హైదర్ అలీ, మండల వైద్యాధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సింగల్ విండో ఆదినారాయణ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులతో కలసి ప్రారంభించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వారు ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి వైద్య సేవలు అందిస్తున్నారు మెరుగైన వైద్యం కోసం ఎక్కడికి రెఫర్ చేస్తున్నారు అనే తదితర విషయాల పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే జగనన్న యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉమ్మడి రాష్ట్రాలలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ ద్వారా ఎంతో మంది పేద ప్రజల వైద్య సేవలు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. తండ్రికి తగ్గ తనయుడు అని పించుకొంటు వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సదుద్దేశం తోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టాంన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డా,విజయ్ కుమార్, వినోద్ కుమార్, చలమారెడ్డి, రాజేంద్ర, గ్రామ వైసిపి నాయకులు, ఏఎన్ఎంలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం...



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట మండలంలోని పోలి గ్రామపంచాయతీ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆకేపాటి మురళి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటినీ,ప్రతి కుటుంబాన్ని,ప్రతి వ్యక్తిని ఆరోగ్య పరంగా సురక్షితంగా ఉంచడమే జగనన్న ఆరోగ్య సురక్షని,జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలనే తపనతో జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నేడు ప్రభుత్వం ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల జబ్బులకు మెరుగైన వైద్యం అందించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో దివంగత నేత వైయస్. రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి గుండె జబ్బులతో బాధపడుతున్న ఎంతోమంది పేదల జీవితాలలో వెలుగులు నింపారన్నారు అలాగే ఈరోజు వారి తనయుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని ఈ యొక్క గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు కృష్ణారావు , రాజంపేట పట్టణ మరియు మండల జెసిఎస్ కన్వీనర్లు వడ్డే రమణ , మందిరం గంగిరెడ్డి , వైఎస్ఆర్సిపి పార్టీ రాజంపేట మండల అధ్యక్షులు రామ్మోహన్ నాయుడు , రాజంపేట మండల కోఆప్షన్ సభ్యులు గౌస్ భాషా , పోలి మురళి రెడ్డి సర్పంచ్ కమలాకర్ , జడ్పిటిసి ప్రతినిధి దాసరి పెంచలయ్య , విశ్వనాథ్ రెడ్డి దండు గోపి వైయస్ సుబ్రహ్మణ్యం నాయుడు , శ్రీరాములు , వైద్యాధికారులు సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,సీ.టీ.యం గ్రామ పంచాయతీ నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు,టిడిపి నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను చైతన్య పరిచారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పట్ల వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తూ బాబుతో నేను కార్యక్రమం విస్తృతంగా కొనసాగించారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి అగ్రపథంలో నడుపుతూ యువతకు మార్గ దర్శకుడిగా,స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ ప్రవేశపెట్టి దేశవిదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబు నాయుడు,స్కిల్ డెవలప్మెంటులో అవినీతి చేశారంటూ ఉద్దేశపూర్వకంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. అంతేకాకుండా సరైన సదుపాయాలు కూడా కల్పించకున్న అధికార దుర్వినియోగం చేస్తుండటం పట్ల మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,మదనపల్లి మండల అద్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి చల్లా శ్రీనివాసులు,యునిట్ ఇంచార్జి మునిరాజ,చల్లా నరసింహులు,వేమన్న,మధుసూధన్‌రెడ్డి,గంగరాజు,నాగేంద్ర, రఘు, మేకలరెడ్డి శేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2023 ఈ-క్రాప్ సామాజిక తనిఖీ



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** గురువారం సుండుపల్లి మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాలలో సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతున్నది అని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు. కావున గ్రామాలలో ఉన్నటువంటి రైతు సోదరులు రైతు భరోసా కేంద్రములకు వెళ్లి మీ యొక్క పంట వివరాలను చూసుకొని ఏవైనా మార్పులు చేర్పులు ఉన్నచో గ్రీవెన్స్ సంబంధిత ఆర్‌బి కే ఇన్చార్జికు తెలియపరిచినచో వాటిని పరిష్కరించడం జరుగుతుంది. ఈరోజు నుండిమూడురోజులపాటుఅన్నిఆర్‌బికేలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే సిబ్బంది వాలంటీర్లు రైతులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిర్రాజు పల్లె గ్రామం నందు గడప గడపకు మన ప్రభుత్వం నిధుల నుండి దాదాపు 40 లక్షలతో సిసి రోడ్ల పనులకు గురువారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి భూమి పూజతో శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారులకు వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ రకాల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టరాన్నరు. ఈ పనులన్నీ నాణ్యమైన రీతిలో పూర్తి చేయాలనిఅధికారులను కాంట్రాక్ట్ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్,ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల కొరకు ఏర్పాటు చేస్తున్న టువంటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పాల్గొన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో కలెక్టర్ ఓ పి విభాగాన్ని మందులను రక్త పరీక్ష కంటి పరీక్ష ఆర్తో ఈసీజీ తదితర విభాగాలను మరియు ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన స్టాల్స్ అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు అనంతరం కలెక్టర్ మరియు ఎమ్మెల్సీ ఇరువురు రక్తపరీక్ష చేయించుకున్నారు అలాగే పోరుమామిళ్ళకు చెందిన బ్రహ్మకుమారి లు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలామంచికార్యక్రమంఅని కలెక్టర్ కొని యాడారు అలాగే ప్రజలు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ అండ్ ఆర్ డి సలహాదారులు నాగార్జున్ రెడ్డి ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బద్వేల్ మార్కెట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చంద్రహాస్ రెడ్డి మరియు వైద్యులు బద్వేల్ ఆర్డిఓ వెంకట రమణ జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండలం ఉపాధ్యక్షులు సీఎం భాష చెన్ను రాజశేఖర్ వైయస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ బాషా మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఎంపీడీవో పద్మనాభరావు తహసిల్దార్ గంగయ్య ఎస్సై మల్లికార్జున్ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ మాదేవి పంచాయతీ ఈవో వెంకటసుబ్బయ్య వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు వార్డ్ మెంబర్లు వాలంటీర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో ఆర్.మధుసూదన్



**కడప మేజర్ న్యూస్ :** కడప నూతన ఆర్డీవోగా ఆర్. మధుసూదన్ కడప ఆర్డీవో కార్యాల యం లోకడపఆర్డీవోగాగురువారం ఉదయం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనం తపురం నందు పని చేస్తూ ప్రస్తుతం కడపకు బదిలీపై రావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిజిల్లా లో పనిచేయడం అదృష్టంగా భవిస్తూన్నానని,ప్రభుత్వఅభివృద్ధి సంక్షేమ పథ కాలను ప్రజల చేరువ చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అందుకు జిల్లా కలెక్టర్ , ఉన్నత అధికారులఆదేశాలనుతూచా తప్పకుండా పాటి స్తూ పనిచేయడం జరుగుతుంది అని అన్నారు.

## గంగవరంను కలిసిన నాయకులు



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** నగరంలోని వైఎస్ఆర్సిపి రెబల్ నాయకులు అయిన గంగవరం శేఖర్ రెడ్డిని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన వచ్చిన విషయం తెలుసుకొని మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో టిడిపి నాయకులు చిలమకూరు గ్రామానికి చెందిన పులికొండ గురువారం కలిసి పలు రాజకీయాలపై చర్చించినట్లు తెలిపారు. ఆయన కలిసిన వారిలో టిడిపి మండల నాయకులు శివశంకర్ రెడ్డి,నరసింహారెడ్డి, అబ్దుల్, శ్రీను, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిది అని జిల్లా పరిషత్ చైర్మన్ అమర్ నాథ్ రెడ్డి అన్నారు గురువారం ఆకేపాటి ఎస్టేట్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన 5,94,000 విలువ చేసే చెక్కులను బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన అన్నారు ముఖ్యమంత్రి నిరంతరం పేద ప్రజల కోసం ఆలోచన చేయడం చాలా శుభపరిమాణం అనునిత్యం పేద ప్రజల కోసం పరిపాలన అందించడం జరుగుతుంది. ఇవాళ జగనన్న సురక్ష కార్యక్రమంలో పేద ప్రజలకు ఆరోగ్యం సంబంధించి ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేద ప్రజలకు మేలు చేయడం చాలా సంతోషదాయకం అని ఆయన అన్నారు. సుండు పల్లి మండలం జి.రెడ్డి వారి పల్లి గ్రామానికి చెందిన యర్రంశెట్టి. శ్రీ విద్యా కు 2,60,000 సిద్ధవటం మండలం మిట్టపల్లి గ్రామానికి చెందినసామర్ల.చిన్నయ్య కు 55,000 సిద్ధవటం మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన బోడగల.లక్ష్మికి 18,000 ఒంటిమిట్ట మండలం కోనరాచపల్లిగ్రామానికిచెందిన ముక్కా సుబ్బారెడ్డికి 40,000 5.కోడూరు మండలం చియ్యవరం గ్రామానికి చెందినబల్లిపల్లి. స్రవంతికి 45,000 పెన గలూరు మండలం చక్రంపేట గ్రామానికి చెందిన ఎన్. సుబ్రమణ్యం 50,00. రాజంపేట మండలం గుం డ్లూరు శంకరా పురం గ్రామానికి చెందిన రాజ బోయిన. రాణి,18,000 రాజంపేట మండలం సిద్దులపల్లి గ్రామానికిచెందినయస్. రామ తులసి కి 18,000 సిద్ధవటం మండలం మాధవరం గ్రామానికి చెందిన బొడ్డగాల లక్ష్మికి 18000 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్ నాయుడు పార్టీ నాయకులు ఏకిరిపల్లి అమర తదితరులు ఉన్నారు.

## అందరి కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమం




**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** మండలంలో గురువారం ఉర్లగడ్డ పోడు లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం లో ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లా డుతూ, రాష్ట్రంలోని ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ఇంటింటి సర్వే ద్వారా అనారోగ్యంతో వున్న వారిని గుర్తించి, వైద్య శిబిరాలను నిర్వహించి, వారికి చికిత్స అందించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ప్రవేశపెట్టిన కార్యక్రమమే, ఆరోగ్య సురక్ష అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆయన వైద్య శిబిరంలో పాల్గొని ఆయన వివరిస్తూ మొన్నటి వరకు ఏదైనా జబ్బు వస్తే మండల కేంద్రానికి వైద్యం చేయించు కునే వారని, నిన్న ఊళ్లోనే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుచేసి వైద్యం అందించే వారని, నేడు ఇంటి ంటికి తిరిగి జల్లెడ పట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారిఆరోగ్యాన్ని మరింత మెరుగు పరిచడమే , ఆరోగ్య సురక్ష పథ కం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జగ నన్న అధికా రం లోకి వచ్చినప్పటి నుండి విద్యా విద్యారంగాలలో విప్ల వాత్మక మార్పులు తీసుకొచ్చారని ఇందులో భాగంగా జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపం చంలో ఎవరూ చేయని విధంగా ,ఆరోగ్య సురక్ష పథకం తీసుకొచ్చారని, అందులోభాగంగా వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే చేసారన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికీ ఇళ్ల వద్దనే ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంద న్నారు. ఈ జగనన్న ఆరోగ్యం సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు వాలంటీర్లు, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, సిహెచ్ ఓలు ఇతర సిబ్బంది చురుగ్గా వ్యవహరించాల న్నారు. ఆరోగ్యశ్రీద్వారా అందిస్తున్న ఉచిత చికి త్సలు, అనుబంధ ఆస్పత్రు ల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,జిల్లావ్యవసాయసలహాల మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సర్పంచ్ గోపి, రామకృష్ణ,సీఐ మధుసూదన్ రెడ్డి,ఎంపిటిసి గని, ఓబుల్ రెడ్డి, రఘు, సిద్దయ్య, ఎంపీడీఓ ,వైద్య అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌కు సన్మానం




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని సైదా గారి వీధిలోని మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదిన దస్తగిరి మరియు వనిపెంట సర్పంచ్ గౌస్ లాజం,వైసిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి. యాకూబ్ ఇరువురి లకు మన ప్రజా సేవా సమితి కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదిన దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమైనవి అని వాటి ఆస్తులకు తిరిగి ప్రభుత్వానికి అప్పగించడానికి అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయుబ్ ఖాన్, గౌరవ అధ్యక్షులు అరబ్, ఉపాధ్యక్షులు సలీం, ట్రెజరర్ మహమూద్, ఎం పి జె రాష్ట్ర సహాయ కార్యదర్శి సలీం, ఇన్ఫోటెక్ టూర్ అండ్ ట్రావెల్ అధినేత షేక్షావలి, అల్లా బకాష్, షరీఫ్, గఫర్, పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి



**కలికిరి మేజర్ న్యూస్ :** బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కలికిరి లో తిరుపతి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీ తిరుపతి లో జరిగే రాష్ట్రస్థాయి బీసీ ఉద్యోగుల మహాసభకు బీసీ ఉద్యోగుల ందరూ హాజం వాలని, బీసి ఉద్యోగుల సమస్యలు, రిజర్వేషన్ల సక్రమ అమలు, కులజనగణన చేపట్టి బీసీల జనాభా తేల్చడం, జనాభా దామాషాగా అన్ని రంగాల్లో నూ, వ్యవస్థల్లోనూ ప్రాతినిధ్యం కల్పించడం, ఓబిసీ సర్టిఫికేట్ ల జారీలో సమ స్యలు, క్రిమీలేయర్ రద్దు, ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పన, బీసీ కమీషన్ కు చట్టబద్ధ అధికారాల కల్పన, రిజర్వేషన్లు అమలులో పారదర్శకత, వంటి అం శాలపై కూలంకషంగాచర్చించితగు తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపా దించి సాధించుకునే దిశగాకృషిచేయడం జరుగుతోందని తెలిపారు.కార్య వర్గం కూ లంకషంగాచర్చించితీర్మానంచేయడంజరుగుతుందని ఆయన వివరిం చారు. కావునప్రతీబీసీఉద్యోగిఈమహాసభకుహాజరైసహకరించాలని పిలుపునిచ్చారు.

## లైంగిక దాడులపై అవగాహన కార్యక్రమం

**కలికిరి మేజర్‌న్యూస్ :** స్త్రీలపై బాలికలపై జరుగు లైంగిక దాడులను ఎదుర్కోవడముపై వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు కలికిరి పోలీసు స్టేషన్ ఎస్ఐ .రహీముల్లాతెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవమును పురస్కరించుకొని, కలికిరి ప్రభుత్వ బాలికొన్నత పాఠ శాల, కలికిరి జడ్పీహెచ్ స్కూల్ ,అక్షర స్కూల్ నందు కలికిరి ఎస్ఐ. రహీముల్ల స్త్రీలపై బాలికలపైజరుగులైంగికదాడులను ఏ విధంగా అరికట్టాలో తెలిపారు. ఈ సందర్భముగా ఏఎస్ఐ మధుసూదనాచారి మాట్లాడుతూ బాలికలు అనుమానిత వ్యక్తులకు దూరముగా వుండవలెనని, తమ పట్ల ఎవరైనా అసభ్యముగా ప్రవర్తించుటకు ప్రయత్నిస్తే వెంటనే తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు తెలపాలని, వీలు కానీ పక్షములో డయిల్ 100 కు సమాచారమిస్తే వెంటనే పోలీసులు వచ్చి రక్షణ కల్పిస్తారని తెలిపారు. అన్ని సమయాలలోనూ బాలికలు అప్రమత్తతతో వుండాలని, తెలి యని వ్యక్తులను నమ్మరాదని,తెలిసిన వారైనా జాగ్రత్తగా వుండాలని హెచ్చరించినారు. సదరు వ్యాసరచనవక్తృత్వ పోటీలలో మొత్తము 29 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలల , ఉపాధ్యాయులు, విద్యార్థినీ , విద్యార్థులు, హెడ్ కానిస్టేబుల్లు రాజేంద్ర ప్రసాద్, రఫీ, కానిస్టేబుల్లు లక్ష్మినారాయణ, జిలానీ పాల్గొన్నారు.




## ఆటోలకు ఇన్సూరెన్స్ 50 శాతం తగ్గించాలి

– యూనియన్ లీడర్ బోదేషావలి



**పీలేరు మేజర్ న్యూస్ :** ఆటో కార్మికులఆటో ఇన్సూరెన్స్ చార్జీలు 50 శాతం తగ్గించి ఇవ్వాలని బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బోదే షావలి తెలిపారు ఈ సమావేశం పీలేరు క్రాస్ రోడ్ లోని పెట్రోల్ బంకు వద్ద గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలకు భారీగా పెంచిన ఇన్సూరెన్స్ ను 50 శాతం తగ్గించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ ఇన్సూరెన్స్ పెంచడంతో ఆటో డ్రైవర్లు సకాలంలో ఇన్సూరెన్స్ చెల్లించ లేక పోతున్నారని ఏదైనా ప్రమాదంజరగ రానిది జరిగితే ఆ వాహనం నడిపే ఆటో డ్రైవర్ కుటుంబం రోడ్డు పాలు అవుతుందని ఇన్సూరెన్స్ ఎక్కువగా పెంచడంతో సకాలంలో చెల్లించకపోవడంతో ఇలాంటి అనర్ధాలు జరుగుతున్నాయని దీనికి ముఖ్య కారణం ప్రభుత్వం పెంచిన ఇన్సూరెన్స్ తో డ్రైవర్లు ఇబ్బందులు గురవుతున్నారని. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఇన్సూరెన్స్ 50 శాతానికి తగ్గించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ హుమయున్, ఆటో యూనియన్ డ్రైవర్లు చిరంజీవి,రమణ, మునీర్, చాన్ బాషా, సుబ్బరాజా, ముబారక్, నౌ లాక్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఊటుకూరు గ్రామము సమీపంలో 24వ తేది సాయత్రం గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి ఫిట్స్ వచ్చి పడిపోయి ఉండగా గ్రామము లోని వారు 108 అంబులెన్సుకి ఫోన్ చేయగా 108 అంబులెన్సు ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా డ్యూటీ డాక్టర్ నుండి మెరుగు అయినా చికిత్స నిమిత్తం కడప రిమ్స్ హాస్పిటల్ కు రెఫెర్ చేయడమైనది. సదరు వ్యక్తి కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ 25.తేది ఉదయం (చనిపోయినాడు.గుర్తు పట్టుటకు గల వ్యక్తి యొక్క ఆనవాళ్ళు:. వయస్సు 45–50 మధ్య ఉంటుంది. నలుపు రంగు చొక్కా, బ్లూ మరియు ఊదా రంగు కలిగిన లుంగి ధరించి ఉన్నాడు వ్యక్తి యొక్క మెడలో ఇత్తడి చైను మరియు నల్ల పూసలు కలిగిన నల్లని తాడు కలిగి ఉన్నాడు. పైన వ్యక్తి యొక్క వివరాలు కానీ, ఏదైనా సమాచారము తెలిసిన యడల రాజంపేట మన్నూరు సబ్ ఇన్స్ పెక్టర్ 9121100573, సి ఐ –9121100572 వారికి తెలుపవలెను., రాజంపేట పోలీస్ వారు తెలిపారు.

## నాక్‌లో శానీ ఎక్స్కవేటర్( జెసిబి) ఉచిత శిక్షణ ప్రారంభం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్( ఎన్ఏసి), ఏపీఎస్ఎస్‌డిసి వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా,ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పిఎంకెవివై 4.0 ఉచిత 60 రోజుల శిక్షణ కార్యక్రమం గురువారం 20 మంది తో ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమం రోజుకు నాలుగు గంటలపాటు ఇవ్వటం జరుగుతుంది. ఆపరేటర్ సర్వీసింగ్ లో కూడా మెళుకువలను సేఫ్టీ తోపాటు నేర్పించటం జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి హాజరు అయిన శానీ మేనేజర్ ప్రేమ్ కుమార్ ,కిషోర్ తెలిపారు. ఈ మెషినరీ ద్వారా ఎక్స్కవేటర్ ఆపరేటర్ నందు అంతర్జాతీయ స్థాయి లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేట్ కూడా అందజేయనున్నారు. అంతేకాకుండామరొకబ్యాచ్‌కోసంకూడాఆసక్తిగల18నుండి 30 సంవత్సరముల వయస్సు గల ఎయిట్ ,టెన్త్ ,ఐటిఐ, డిప్లమో డిగ్రీచదివిన వారినుండి ధరకాస్తులను కోరుతున్నామని నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రాకేష్ తెలిపారు. ఆసక్తికలిగినవారుతమ ఆదార్ కార్డు,రేషన్ కార్డు,పదవ తరగతికి సంబంధించిన సర్టిఫికెట్స్ నాలుగు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో న్యాక్ సెంటర్, పులివెందుల,వైయస్సార్‌జిల్లాలోన్యాక్‌శిక్షణాకేంద్రంనందుసంప్రదించగలరు, లేదా99851421559000517637నంబర్ నందు సంప్రదించగలరు



# సీఎం జగన్ అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారు

– బాబుతో నేను భవిష్యత్తు గారెంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి



మినీ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో చేస్తున్న అక్రమాలు రాష్ట్రంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి పుట్టగతులు లేకుండా పోవడం ఖాయమని జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం జమ్మల మడుగు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుఅక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమము నిర్వహించారు. ముందుగా పట్టణంలోని నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు అనంతరం భూభాష్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేశారని తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేక జగన్ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందని తెలిపారు. పేద ప్రజల బతుకుల్లో వెలుగు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనిచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో ఇంటింటికి తిరుగుతూ వివరించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,టిడిపినాయకులు బాల పుల్లా రెడ్డి,గట్టు పుల్లయ్య, మహేంద్ర, రామ్మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి,భాష,పెద్దపుల్లారెడ్డి,చిన్న పుల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం, మునేష్, జగదీష్, నాని, జగన్నాయకులు, మహబూబ్ బాషా, గోపాల్, వెంకట రమణ, గిరి, మునిస్వామి,దేవేంద్ర, మాలిక్, షరీఫ్, గౌస్ పీర్, సుభహాన్, వల్లి, రామయ్య, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



మినీ మేనిఫెస్టోను ప్రజలకు విరుస్తున్న భూపేష్ రెడ్డి





# కళలు ద్వారా సామాజిక ప్రగతి

తొగటవీర క్షత్రియ చైతన్య గీతా ఆవిష్కరణలో కడప మేయర్ కే. సురేష్ బాబు

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కళల ద్వారా సామాజిక ప్రగతి సాధ్యమని కడప నగర మేయర్ కే సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ చైతన్య దృశ్య శ్రవణ గీతాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు కారణజన్ములని వారు ప్రదర్శించే కళల ద్వారా సామాజిక ప్రగతి సాధ్యమని, కలల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కూడా ప్రాచీన కలలు ప్రముఖ పాత్ర వహించా యని, కళారూపాలను సంరక్షించుకొని కళాకారు లను ఆదుకోవాలని ఆయన తెలిపారు .తొగటవీర క్షత్రియ చైతన్య గీతంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, సాధక బాధలను కళ్లకు కట్టినట్లు చూపించి ఐక్య మత్యం ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందని సమాజానికి సందేశం ఇవ్వడం ఎంతైనా అభినందనీయం అన్నారు. ఈ గీతాన్ని సూరిబాబు అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి , తొగట వీరక్షత్రియ కులస్తుల సంక్షేమానికి తనవంతు బాధ్యతగా ఎటువంటి సహకారాన్ని అయినా అందిస్తానని తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కుల సంగాలు కులస్తుల సంక్షేమానికి వారి ఆర్థిక పురోభివృద్ధికి బాటలు వేయాలని, అప్పుడే సమాజంలో ఆదరణ ఉంటుందన్నారు . చదువు ప్రాముఖ్యత ,సంస్కృతి సాంప్రదాయాలు, దురాచారాల గురించి ఈ గీతంలో చక్కగా ఆవిష్కరించారనిఆయన పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమంలో తాను కూడా పాలుపంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా



ఆయన కళాకారులను, చైతన్య గీతం లో పాలుపంచుకున్న సాంకేతిక నిపుణులను అభినందించి జ్ఞాపికలు బహుకరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, కార్పొరేటర్లు మల్లికార్జున, రామలక్ష్మణరెడ్డి,రాష్ట్రవైసీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సిబ్యాల విజయభాస్కర్, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్ ,కడప సహాయ సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మీనారాయణ, సిఆర్ఐ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సిఆర్ఐ సునీల్ జయంత్, 21 డివిజన్ ఇంచార్జ్ మోతుకూరుసుబ్బరాయుడు ,రేఖం ఆంజనేయులు, ఈడెం లక్ష్మీనారాయణ ,చిత్ర గీతం దర్శకులు హబిబ్, సంగీత దర్శకులు సిహెచ్ బాబు, డిఓపి పెద్ద బుద్ధి ప్రసాద్,చౌడం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 250 మంది గర్భవతులకు శ్రీమంతం నిర్వహించిన మండల అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డి



**పుల్లంపేట మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండల సభ ప్రాంగణంలో గురువారం పుల్లంపేట మండల అధ్యక్షుడు ముద్దా వెంకటసుబ్బారెడ్డి అత్యంత వైభవంగా250 మంది గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన గర్భవతులకు చీర పసుపు కుంకుమ గాజులు పండ్లు ఇచ్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము ఏ నాయకులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించలేదని తమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా మతాలకతీతంగా ప్రతి ఒక్క గర్భవతికి ప్రతి సంవత్సరము ఈ యొక్క సీమంత కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు తాసిల్దార్ నరసింహా కుమార్ మాట్లాడుతూ తన భర్త ,బిడ్డ నిండునూరేళ్లు ఉండాలని ప్రతి శ్రీమతి కోరుకుంటుందని యత్ర నార్యంతో పూజ్యంతే తత్రమహంతే దేవత స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు ఉంటారని కావున ప్రతి స్త్రీకి వారి జీవితంలో జరిగే అత్యున్నత పుష్కరం సీమంతం కార్యక్రమం ఈ సీమంతం అంటే సాక్షాత్తు ప్రతి స్త్రీలో అమ్మవారిని చూస్తామని కావున ప్రతి ఒక్కరూ గర్భవతులకు శ్రీమంతం నిర్వహించాలన్నారు రైల్వే కోడూరు సిడిపిఓ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ ప్రతి స్త్రీ కొన్ని విషయాలను పుట్టింటి వారిని ఆశిస్తుందని కార్యేషు దాసి కరనేశు మంత్రి మాత బోజ్యేషు మాత రూపేషు లక్ష్మి క్షమయా దరిత్రి స్త్రీ ప్రతిరూపమని అలాంటి ప్రతి స్త్రీ తనకంటూ ఏమి కోరుకోదని అలాంటి ఆడబిడ్డల కోరిక శ్రీమంతం నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ వైద్యాధికారి శేఖర్ మాట్లాడుతూ గర్భవతులు తప్పకుండా అంగన్వాడీ కేంద్రంలో లేక తమ పేరు నమోదు చేసుకోవాలని నమోదు చేసుకున్న వెంటనే వారికి ప్రసవానికి ప్రైవేట్ ఆసుపత్రిలోకి వెళ్లి వేలాది రూపాయలు పోగొట్టుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవంచేసుకోవాలని పుల్లంపేటలో ఇద్దరు వైద్యులు ముగ్గురు స్టాఫ్ నర్స్ లో ఉన్నారని రెండవ మూడవ కాన్పులు ఇక్కడే చేస్తారని మొదటి కానుపు రాజంపేట చేస్తామని రాజంపేటలో నలుగురు గైనకాలజిస్టు ఉన్నారని సాధ్యమైనంత వరకు మామూలు ప్రసవం చేస్తారని వీలు కాకపోతే ప్రభుత్వాసుపత్రిలోనే ఆపరేషన్ చేయడం ఆపరేషన్ ఉచితంగానే చేస్తారని అవసరమైతే రక్తం కూడా అక్కడే అందుబాటులో ఉంటుందని కావున ప్రతి గర్భవతి తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స తీసుకుంటూ ప్రసవం చేసుకోవాలని ఆయనకోరారుఈకార్యక్రమంలోవీడియో ఎంపీడీవో రఘురాం, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ ముస్తాక్,విజయ్‌కుమార్‌రెడ్డి , వైద్యాధికారి మనోజ్ కుమార్,రామసుబ్బారెడ్డి,మాజీ మండల అధ్యక్షురాలుముద్దాపెద్దవిజయమ్మ,సర్పంచులు, ఎంపిటీసీలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అన్నమయ్య డ్యాం నిర్వాసితులను ఆదుకోవాలి

– జనసేన పార్టీ నిర్వహించిన కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాలసంఘీభావం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురువారం నాడు జనసేన పార్టీ నేతలు రాజంపేట పట్టణంలోని ఉదయగిరి ఎల్లమ్మ దేవాలయం వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అన్నమయ్య డ్యాం నిర్వాసితులను ఆదుకోవాలని జనసేన పార్టీ నేతలు ఆర్డీవోకి వినతిపత్రాన్ని అందజేశారు.జనసేన పార్టీ నేతల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు టిడిపి నేతలతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా అక్రమంగా అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా వెంటనే బయటికి రావాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మరియు జనసేన పార్టీ నేతలు అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ, యం.వెంకటేశ్వరరావు, రామా శ్రీనివాసులు ఇంకా పెద్ద ఎత్తున జనసేన టిడిపి శ్రేణులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ అధికార పార్టీ ఇసుక దోపిడీ కారణంగా అన్నమయ్య ప్రాజెక్ట్ కట్ట తెగిపోవడంతో ప్రాజెక్ట్ దిగువ ప్రాంతాన ఉన్న పలు గ్రామాలలో వరదల దాటికి సుమారు 48 మంది మనుషులు, ఇల్లు, పశువులు, సంపద పూర్తిస్థాయిలో నష్టపోయాంన్నారు.ఈ సంఘటన జరిగి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బాధితులకి ఇప్పటివరకు సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన. పోలేదన్నారు. ప్రభుత్వం దిగువ ప్రాంత ప్రజలకి న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఇప్పటివరకు బాధితులకు పక్కా ఇల్లు కూడా కట్టించలేదని, వ్యవసాయ పొలాలపై మేటవేసిన ఇసుకను కూడా ఇంతవరకు తొలగించలేదని ఎంతోమందిఆగ్రామాల్లో వ్యవసాయాన్ని ఆధారంగా నమ్ముకుని జీవిస్తున్నారని అలాంటిది ఇంకా ఇసుక మేటలను తొలగించకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని వెంటనే వ్యవసాయ భూమిపై ఉన్న ఇసుక మేటను తొలగించి నిర్వాసితులను అన్ని విధాల ఆదు ఓకోవాలని డిమాండ్ చేశారు.లిఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం



**చక్రాయిపేట మేజర్‌న్యూస్ :** చక్రాయిపేట మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశాన్ని శ్రీశక్తి భవన్ స్థానిక ఆంజనేయపురం లో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి నాగమణి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డి ఏ ప్రసాద్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు పేదరిక నిర్మూలనకు జీవనోపాధి కార్యక్రమాలు సంఘ నిధులు శ్రీనిధి, ఉన్నతి బ్యాంకు రుణాలు సామాజిక పెట్టుబడి నిధులు అనుసంధానం చేసి స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సంఘం సమావేశాలు గ్రామ సమాఖ్య సమావేశాలు తప్పక నిర్వహించి ఆర్థికపరమైన అంశాలపైన సభ్యులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు రీపేమెంట్ చేయుటలో డిజిటలైజేషన్లో భాగంగా పేటీఎంద్వారారుణాలుచెల్లింపులు చేయాలని సూచించారు. మండల మహిళా సమాఖ్య గ్రామ సమాఖ్య మరియు స్వయం సహాయక సంఘాలు మహిళలకు పీఎంజేజేబీవై, పీఎం యస్ బీ వై ఇన్సూరెన్స్ తప్పక కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల రహిత గ్రామాలుగా మండలం గా మార్చుటకు డ్వాక్రా మహిళలు కృషి చేయాలన్నారు.అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో మహిళా పాడి రైతులకు డిసిసిబి ల ద్వారా స్వల్ప కాలిక రుణాలు 3% వడ్డీ తో మహిళా పాడి రైతులకు మంజూరు చేయుచున్నారని వివరించారు..ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ సెక్యూరిటీపై అవగాహన



**వేంపల్లె మేజర్ న్యూస్:** సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు తెలిపారు. గురువారం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు కిరణ్మయి,షఫీవుద్దీన్ లు దాదాపు 150 మంది విద్యార్థులతో సైబర్ సెక్యూరిటీపై ఫీడ్బ్యాక్ నిర్వహించి, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే సైబర్ రంగంలో జరుగుతున్న అవకతవకలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు పరిశీలించిన ఏడిఏ శ్రీలత

**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని బంగ్లా వద్ద గల ఆగ్రో రైతు సేవా కేంద్రం లోని పలు రికార్డులను ఏడిఏ శ్రీలత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆగ్రో సేవా కేంద్రం యజమానితో మాట్లాడుతూ రైతులకు ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ చేసి ఎరువులు అందజేయాలని వారికి తెలిపారు. ఆగ్రో సేవా కేంద్రంలో రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో వారిని ఆమె అభినందించారు



# జనసేన మండల నూతన కమిటీ...



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం జనసేన మండల కన్వీనర్ పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆదేశాల మేరకు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ కమిటీలో మార్పులు చేర్పులు చేసి కొత్తగా పార్టీకి బలంగా కష్టపడే వారికి అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ముందు ఎవరైతే కమిటీలో బాగా ఉత్సాహంగా ఉన్నారో వాళ్ళను కూడా తీసు కోవడం జరుగుతుందని అన్నారు.ఈ కమిటీని పార్టీ అదిష్టానం అతి త్వరలో డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ విడుదల చేస్తారనిఅన్నారు.మధు,నరేంద్ర,బావజన్,మహేష్,అనిత,కామాక్షి అంజి, రాంబాబు,శంకర,అరవింద్,గణేష్,కళ్యాణ్,కోటప్పజన సైనికులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ ముసాయిదాల్లో రైతుల జాబితాను ఆర్బికే కేంద్రాలలో బోర్డులో పెట్టండి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** 2023 సంవత్సరంకు పంట సాగుకు సంబంధించిన ఈ క్రాప్ ముసాయిదా లిస్టును గ్రామ రైతు భరోసా కేంద్రాలలో అతికించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాని పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని రామాపురం, వీరబల్లి, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు మండలాలకు చెందిన ఆర్బికే కేంద్రాలలో పనిచేస్తున్న సిబ్బందికి క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఈ ఖరీఫ్ కు సుమారుగా 30 వేల ఎకరాలలో పంట సాగు చేశారని ప్రతి ఆర్ బి కే పరిధిలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల వివరాలను గ్రామ సభల్లో సమగ్రంగా చదివి వినిపించాలన్నారు.ఈ క్రాప్ చేయించుకొని లిస్టులో పేర్లు లేని వారు మళ్లీ సవరించు కోవాలన్నారు.అంతేకాకుండా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సవరించుకోవచ్చు అన్నారు. ఈ క్రాప్ చేయించుకొని పంట నమూనాలుఏమైనాఅభ్యంతరాలుఉంటే రాత పూర్వకంగా మళ్ళీ సవరించుకోవచ్చు అన్నారు. ఈక్రాప్ బుకింగ్ సవరణ అనంతరం ఎలాంటి మార్పులు చేర్పులు ఉండమన్నారు.మండల పరిధిలోని విఏఏ, వీహెచ్, వి.ఎస్, ఏ.ఈ.ఓ లు పంట సాగుచేసిన రైతులతో చర్చించి వివరాలు సక్రమంగా ఉండేటట్లు చూడాలన్నారు.పంట సాగు చేసిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో బాబు రమేష్ రావు, ఏ.ఈ.ఓ లు,వీహెచ్,వి.ఎస్ఏ., విఏ ఏ సిబ్బంది పాల్గొన్నారు

# రోడ్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ,అధికారులు...

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :**బద్వేల్ పట్టణంలో ఇటీవల సిమెంట్లు రోడ్లను నిర్మిస్తున్నారు అందులో భాగంగా 14వ వార్డులో రోడ్డు పనులకు ఆటంకం చెబుతూ రోడ్డు పనులను కొంతమంది అడ్డుకున్నారు ఈ విషయమై బుధవారం మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, 17వ వార్డ్ కౌన్సిలర్ సత్యనారాయణ సమక్షంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి విచ్చేసి 14వ వార్డులో ఉన్న రోడ్డు సమస్యలను పరిశీలించి స్థానికులను విచారించి రోడ్డు అందరి కోసం కావున వెంటనే అక్కడ ఉన్న గోడను తొలగించాలని మున్సిపల్ చైర్మన్ వాకమల రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రోడ్డు కాంట్రాక్టర్ కు సూచించారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ప్రతాప్ కుమార్ మీసాల రవి,మహమ్మద్, రిటైర్డ్ ఏఎస్ఐ దేవదానం, గోవిందమ్మ స్థానిక., వార్డు ప్రజలు పాల్గొన్నారు



# అన్నమయ్య బాధితులను వెంటనే ఆదుకోవాలి

– జనసేన పార్టీ రాజంపేట ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ





**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య వరద బాధితులను ఆదుకోవాలని జనసేన పార్టీ రాజంపేట ఇంచార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. గురువారం అమ్మమయ్య వరద బాధితుల అవస్థలు గురించి జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని ఎల్లమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల రాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మలిశెట్టి వెంకట రమణకు సంఘీభావం తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి ఫ్లై ఓవర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు జనసేన, టిడిపి నాయకులు సంయుక్తంగా ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఆర్డీవో రామకృష్ణారెడ్డికిఅన్నమయ్యప్రాజెక్టు వరద బాధితులను ఆదుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు , జనసేనపార్టీరాష్ట్రచేనేతకార్యదర్శి రాటాల రామయ్య.కడప జిల్లా లీగల్ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రాజు, ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు ,వెంకటేశ్వరరావు ,రామా శ్రీనివాసులు, కోటయ్య నాయుడు, సతీష్ రాజు,గోపి,గోపాల్,చౌడయ్య,జనసేన వీర మహిళలుజడ్డ శిరీష,మాధవి, అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగినది.

# జగన్ ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్రంలోని ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ఇంట ింటి సర్వే ద్వారా అనా రోగ్యంతో వున్న వారిని గుర్తించి, వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అంది ంచి ప్రతి ఒక్కరూ ఆరో గ్యంగా ఉండాలని జగనన్న ప్రవేశపెట్టిన కార్యక్రమమే ఆరోగ్య సురక్ష అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గారు అన్నారు. ఈ రోజు ఉదయం చిట్వేల మండలం సీఎం రాచపల్లి నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష"వైద్య శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు ఏదైనా జబ్బు వస్తే మండల కేంద్రానికి వైద్యం చేయించుకునే వారని, నిన్న ఊళ్లోనే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుచేసి వైద్యం అంది ంచే వారని, నేడు ఇంటింటికి తిరిగి జల్లెడ పట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చినప్పటినుండి విద్యా విద్యారంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఇందులో భాగంగా జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రప ంచంలో ఎవరూ చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తీసుకొచ్చారని, అం దులో భాగంగా వాలం టీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే చేసారన్నారు. ఈ కార్యక్ర మంలో కోడూరు సిఐ మధుసూదన్ రెడ్డి చిట్వేల్ మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ చెవ్వు శ్రీనివాస్ రెడ్డి జిల్లా వ్యవసాయ సలహాల మండలి చైర్మన్ కుమార్ రెడ్డి, వైఎస్ ఎంపిపి ధ్వజా రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, ఎంపీడీఓ శివరాం రెడ్డి ,వైద్య అధికారులు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బి మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# లాభాల బాటలో డిసిసి బ్యాంక్..

– సొసైటీల బలోపేతానికి కృషి చేయండి



**కడప మేజర్ న్యూస్ :** మొండి బకాయిలు వసూలు కు తీసుకోవలసిన లీగల్ చర్యల గురుంచి ఒక రోజు వర్క్ షాప్ కడప డీసీసీ బ్యాంక్ అనుబంధ సొసైటీ సీఈఓ లకు ఓఎస్డిశ్రీ గుజ్జప్ప ఆధ్వర్య ంలో ఈ రోజు కడప డీసీసీ బ్యాంక్ హెడ్ ఆఫీసు లో నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశానికి పిఐసి మల్లెల ఝాన్సీ రాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కడప డీసీసీ బ్యాంక్ నష్టాలలో నుండి లాభాలలోకి వచ్చిందని ఇప్పుడు సొసైటీ లను లాభాల బాటలోకి తేవడం తమముందు ఉన్న ప్రధమ కర్తవ్యం అని అందుకోసం సొసైటీల సీఈఓ లు తమ వంతు సహకారం అందించాలి అని అన్నారు, రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా హెచ్ ఆర్ పాలసీ అమలు పరచలేదని.. కానీ కడప డీసీసీబ్యాంక్‌లో సొసైటీ సిబ్బందికి హెచ్ఆర్ పాలసీ అమలు చేయడం వ లన సొసైటీ సిబ్బందికి మంచి జీతాలు ఇవ్వగలు గుతున్నా మని అన్నారు. అలాగే సొసైటీ సిబ్బందికి ఆరోగ్య భీమా కూడా కడప డీసీసీ బ్యాంక్ ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఇప్పుడు సిబ్బంది తమ వంతు బాధ్యత గా సొసైటీలను లాభాల బాట లోకి తీసుకుని రావాలన్నారు, రైతులకు సకాలంలో ఋణాలు మంజూరు చేయాలని అలాగే గడువు లోగా ఋణాలు తిరిగి చెల్లించడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు తెలియ చేయాలన్నారు, షాపింగ్ కాంప్లెక్స్ కి గానీ, పెట్రోల్ బంక్ లకు గానీ, ఫంక్షన్ హాలులకు గానీ దేనికైనా సొసైటీలు మల్టీ సర్వీస్ సెంటర్ గా మార్పు చేయడానికి కేవలం 4% వడ్డీకి ఇస్తున్నా మని ఈ సౌకర్యం ఉపయోగించుకుని సొసైటీలను లాభాల బాటలోకి నడిపించడానికి కృషి చేయాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగస్తులకు కూడా డీసీసీబీ ఉద్యోగస్తుల వలె బాడ్జీ లు ఇవ్వడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో కడప డీసీసీ బాంక్ సీఈఓ కందుల రాజేంద్ర కుమార్, బాంక్ సలహాదారులు సహదేవ రెడ్డి, పిడిసి ఇంచార్జి వీర శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందులమునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి , మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ యస్ హాఫీ జుళ్ళా ,మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి, కౌన్సిలర్ శ్యామల తో కలిసి గురువారం స్థానిక 22వ వార్డు నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నగరి గుట్ట నందలి వై.ఎస్.ఆర్.అర్బన్ హెల్త్ సెంటర్ నందు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఈ జగనన్న ఆరోగ్యసురక్షకార్యక్రమంలోపాల్గొనివారి ఆరోగ్యాన్ని పరిశీలించుకొని వైద్యులు ఇచ్చే సూచనలు మరియు సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్ గౌరవ కౌన్సిలర్లు వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# సమన్వయంతోనే మండల అభివృద్ధి సాధ్యం..

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్ :** మండల అభి వృద్ధికిఅధికారులు,ప్రజాప్రతినిధులు,సమన్వ యంతో పనిచేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో మండల సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికా రులు వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అలాగేమండలంలో జరుగు తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని జగనన్న లే అవుట్ లలో జరుగుతున్న గృహ నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులం దరికీ అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు,చొరవచూపాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో గిరిధర రెడ్డి, తహసీల్దార్ విద్యా సాగర్, వైస్ ఎంపీపీ శోభా శంకర్, సింగల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం, సీడీపీఓ భాగ్యమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ రజిని సురేంద్ర, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దూలం రవికుమార్ రెడ్డి, సర్పంచ్ లు తమక శంకర్, సుబ్బిరెడ్డి, శివప్రసాద్, శ్రీదేవి రామకృష్ణ, నాగరత్నమ్మ భాస్కర్ నాయుడు, పూల గిరీష్, రహంతుల్లా, ఎంపీటీసీలు కార్యం చంద్రశేఖర్, నాగార్జున రెడ్డి, కేశవ, ఏవో ప్రేమలత, ఎంఈఓ నారాయణ, డాక్టర్ పురుషోత్తమ నాయక్, ఏఈలు హరి, శ్రీనివాసులు, ఉత్తన్న, నిరంజన్ రెడ్డి, వైసీపీ నాయకులు కుంచె శ్రీనివాసులు, సందీప్, సాదిక్‌భాషా,కోట్లోని వెంకటరెడ్డి, ప్రదీప్, మహబూబ్ బాషా, శివారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.



# అమ్మవారిపై భక్తిని చాటుకున్న పచ్చిపాల వసంత కుమార్

– శ్రీఎల్లమ్మ తల్లి ఆలయానికి 100 మూటల సిమెంట్ విరాళం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మదనపల్లి మండల అధ్య క్షులు పచ్చిపాల వసంత కుమార్ అమ్మవారిపై తన భక్తిని చాటుకు న్నారు. మండలంలోని సీటీఎం క్రాస్ గ్రామం,చిలకవారిపల్లి సమీపంలోని ఊసనొద్దు వద్ద శ్రీఎల్లమ్మ తల్లి ఆలయ జీర్ణోద్ధరణ మరియు ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా ఆలయ జీర్ణోద రణకు పచ్చిపాల వసంత కుమార్ గురువారం 100 మూటల సిమెంటును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వసంత కుమార్ మాట్లాడుతూ శతాబ్దంపైగా చరిత్ర కలిగిన మహిమాన్విత శక్తి స్వరూపిణి శ్రీఎల్లమ్మ తల్లి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో తాను భాగస్వామ్యం కావ డం ఆనం దంగా ఉందన్నారు. మన సంస్కృతి,సాంప్రదాయాలకు ఆలయాలే నిదర్శనాల న్నారు. వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ నేప థ్యంలో గ్రామస్తులు 100 మూటల సిమెంట్ విరాళంగా అందజేసిన వసంత కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన,ఆయన కుటుంబంపై శ్రీఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆలయ జీర్ణోద్ధరణకు దాతల సహకారం మరువలేనిదన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కృష్ణా జలాల పున : పంపిణీపై బిజెపి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

### అని రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం పిలుపు




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆఫీసు నందు గురువారం 11 గంటలకు అఖిలపక్షం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా మలిశెట్టి రాహుల్, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు మలిశెట్టి జతిన్ ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు టి రాధాకృష్ణ. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్ , సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సిపిఐఎంఎల్ కోడూరు ఏరియా కార్యదర్శి దాసరి జయచంద్ర, కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాహిబ్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు మలిశెట్టి జతిన్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్కు విభజన సమయంలో జరిగిన సాగునీటి ప్రాజెక్టుల కు సంబంధించిన జల కేటాయింపుల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం ఏపీకి ముఖ్యంగా కరువు కాటకాలకు నిలయమైన రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, దీన్ని ఏమాత్రం అడ్డుకోకుండా రాష్ట్రంలోని జగన్మోహన్ ప్రభుత్వం కేంద్రానికి తెలంగాణ రాష్ట్రానికి దాసోహంగా మారడం రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతుందని కృష్ణ జలాల పునః పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని అన్నారు.రాష్ట్రంలో లక్షల ఎకరాల భూములు బీడు భూములుగా మారి దుర్భిక్షంగా మారి మారాయని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్రంలో 671 మండలాలు ఉండగా అందులో 611 మండలాలు గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయని, అందులో 300 మండలాలు సాగునీరు లేక తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను అనుభవిస్తున్నా యని, దీంతో రైతులు ఆత్మహత్యలు వలసలు జరుగుతున్నాయని వివరించారు. అక్టోబర్ 4వ తేదీన ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉండగానే కేంద్ర కేబినెట్ సమావేశమై కృష్ణా జలాలపై కేంద్ర క్యాబినెట్ సమావేశమై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని అదే సమయంలో ఢిల్లీలోనే ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి పల్లెతి మాట అనకపోవడం చూస్తుంటే రాష్ట్రం ఏగతి పాలైన నాకు సంబంధం లేదని తన స్వభావం కోసం నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాడని, ఘాటుగా విమర్శించారు. బ్రిజస్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ను ఇంతవరకు నోటిఫికేషన్ చెయ్యని పరిస్థితుల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీ బాధ్యతను మళ్లీ అదే ట్రిబ్యునల్కు కట్టబెట్టడం భావ్యం కాదన్నారు. కొత్త ట్రిబ్యునల్ను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆంధ్ర తెలంగాణకు మాత్రమే కొత్త ట్రిబ్యునల్ను ఏర్పాటు పరిమితం చేయడం కేంద్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రేనని వారు విమర్శించారు. కర్ణాటక ఎన్నికల సమయంలో అక్కడ గెలుపే లక్ష్యంగా అప్పర్ భద్రడాం ఎత్తు పెంచుతూ దానికి కావలసిన నిధులను కేటాయించిందని అక్కడ ఓటమి చెందడంతో దానికి తిలోదకాలు ఇచ్చిందని ఇప్పుడు తెలంగాణ ఎన్నికల దృశ్య ఆంధ్ర రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తూ, తెలంగాణలో గెలిపే ధ్యేయంగా గెజిట్ నోటిఫికేషన్ తేవడం తీవ్ర అన్యాయం అన్నారు. జగన్ కేసులు నుంచి బయటపడ దానికి తెలంగాణలోని ఆస్తులను కాపాడుకోవడానికి కేంద్రానికి ఊడిగం చేస్తున్నాడు ,తప్ప ప్రజల కోసం రైతుల కోసం ఏమాత్రం ఆలోచించకుండా వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ముందుకు వెళు_న్నాడని ,ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రానికి రాజధాని దిక్కులేదు కానీ ప్రాజెక్టులకు నిధుల కొరత తీవ్రంగా అల్లాడుతున్న నాకేం పట్టింది 30 సంవత్సరాల నేను పదవిలో కొనసాగితే చాలు అన్న చందంగా ముందు ముందుకు వెళ్తున్నారన్నారు. జగన్ ఇడుపుల పాయలో ఉన్న బెంగళూరు ప్యాలెస్ లో ఉన్న ప్రజలకు అవసరం లేదని సాగునీరు త్రాగునీరు ఉంటేనే భవిష్యత్ తరాలకు ఆంధ్రాలో బ్రతకగలిగే యోగ్యత ఉంటుందని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్ర రూపం దాల్చే విధంగా ముందుకు వెళ్తామని, ఈ ఉద్యమానికి రాజకీయ పార్టీలో పాటు ప్రజల బలం కూడా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఏరియా నాయకులు మలిశెట్టి వెంకటయ్య, సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి కేశంప్రసాద్,పెనగలూరుమండల కార్యదర్శి గానుకిపెంట ఆదినారాయణ,సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారా యణ ,ఏఐటియుసి పెనగలూరు మండల కార్యదర్శి ఈరి సుబ్బరాయుడు, మహిళా సమాఖ్య ఓబులవారిపల్లిమండలకార్యదర్శిమడగలం రోజమ్మ, అఖిలపక్ష నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ఎపి ఈఎ పిసిఈటి మూడవ విడత కౌన్సిలింగ్ నిర్వహించాలి

### – ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెలఅమృత్ తేజ డిమాండ్



**పీలేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎపి ఈఎ పిసిఈటి రాసిన విద్యార్థులకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి,విద్యాశాఖ మంత్రి స్పందించి ఒకటవ,రెండవ కౌన్సిలింగ్ నిర్వహించిన విధంగా ప్రభుత్వం మూడవ కౌన్సిలింగ్ నిర్వహిం చాలని, చాలా మంది విద్యార్థులు మూడవ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.అనేక మంది విద్యార్థులు సామాజిక మధ్యమాల ద్వారా తమకు న్యాయం చేయాలని ఎన్.ఎస్.యూ.ఐ నాయకులకు సందేశాలు పంపుతూ వారికి అండగా నిలవాలని కోరినట్టు తెలిపారు.ఒకటి,రెండు కౌన్సిలింగ్ కు హాజరైన విద్యార్థులకు మరియు ఇతర ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు కూడా మూడవకౌన్సిలింగ్లోఅవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేవలం ఒకటి రెండు కౌన్సి లింగ్ల లో77%మాత్రమేసీట్లు భర్తీ అయ్యాయని మిగతా 27,590 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే మూడవ కౌన్సిలింగ్ నిర్వహిస్తే దాదా పుగా 13వేల మందికి పైగా విద్యారు లకు న్యాయంజరుగుతుందనితెలి పా రు. దీనిపైనరాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించి విద్యార్థులకు అండగా నిల వాలనిడిమాండ్చేశారు.దీనిపైనరాష్ట్ర ప్రభుత్వంసమగ్రవిచారణ నిర్వహిం చాలనితెలిపారు.మూడవకౌన్సిలింగ్ నిర్వహించలేనితరుణంలోవిద్యాశాఖ మంత్రికార్యాలయాన్ని,ఉన్నతవిద్యా మండలికార్యాలయాన్ని ఎన్.ఎస్. యూ.ఐ ఆధ్వర్యంలోముట్టడిస్తామని తెలిపారు.

# ఎన్‌సిఈఆర్‌టి సిఫార్సులను తీవ్రంగా ఖండిస్తున్న కాంగ్రెస్ పార్టీ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలలో ఇండియా స్థానంలో భారత్ అనే పేరు చేర్చడంతో పాటు, చరిత్ర వక్రీకరణకు పూనుకున్న ఎన్‌సిఈఆర్‌టి సిఫార్సులను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ పేర్కొన్నారు.భారతదేశంలో విపక్షాలన్నీ కలసి కూటమిగా ఏర్పడి, దానికి "ఇండియా" అని నామకరణం చేసినప్పటి నుంచి భాజపాకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, దానిలో భాగంగానే ఇండియా పేరుపై రాద్ధాంతం చేస్తుందని, చివరకు పిల్లలు చదువుకునేటువంటి పాఠ్యపుస్తకాలపై కూడా వీరి ప్రభావం చూపడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. ఇండియా కూటమికి భయపడే ఆ పేరును లేకుండా చేయాలని, ఎప్పుడో పురాణాల కాలంలో "భారత్" అనే పేరు ఇండియాకు ఉందని, వీరి 9 సంవత్సరాల పరిపాలన కాలంలో గుర్తుకు రాని పురాణాలు, ఇండియా కూటమి ఏర్పడిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటని , ఇది భాజపా ద్వంద్వనీతికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత స్వాతంత్ర సమరంలో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా ప్రతి భారతీయుడు మరియు ప్రతి భారతీయ రాజులు, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని , వారు కేవలం స్వాతంత్ర కోసమే శక్తి వంచన లేకుండా కృషి చేసి స్వాతంత్రం సంపాదించారని ఆయన గుర్తు చేశారు. అది మరిచిపోయిన బిజెపి ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి ముస్లిం రాజుల చరిత్రను తొలగించి మార్చి రాయాలని చూస్తోందని, ఇటువంటి నీతి చాలా దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని కారణంగా చరిత్ర కనుమరుగైపోయి విద్యార్థుల ఆలోచనలు సైతం పక్కదారి పట్టే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తుందని, దీన్ని వెంటనే ప్రతిపక్షాలన్నీ తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్ సి ఈ



ఆర్ టి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఇండియా పేరును యథా తథంగా కొనసాగించి , చరిత్ర వక్రీకరణ ను చేయరాదని ! కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నానని ఆయన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

# హక్కులు సామాజిక న్యాయం కొరకు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** దళిత హక్కులను పరిరక్షించాలని, సామాజిక న్యాయం పరిరక్షణ కొరకు డిసెంబర్ 4న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విన్నవించాలని తలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సభ్యులు, పోరుమామిళ్ల మండల కార్యదర్శి నాగ దాసరి వీరయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్ భవనంలో జరిగిన చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమల్లోకి తీసుకురావాలని, భూమిలేని ప్రతి పేదవాడికి అసైన్మెంట్ కమిటీ ద్వారా రెండు ఎకరాల భూ పంపిణీ చేయాలని, ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు కాకుండా 200 రోజుల పనిని కల్పించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాల్సిఉందని డిమాండ్ చేశారు. డప్పు, చర్మకారులకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, పేదవారు నిర్మించుకునే గృహాలకు ఐదు లక్షల రూపాయల నిర్మాణ వ్యయాన్ని పెంచాలని, ఉపాధి హామీ పథకం కొరకు కేంద్ర ప్రభుత్వం 2 లక్షల కోట్ల నిధులు మంజూరు చేయాలని, ఉచితవిద్యుత్తు200యూనిట్లు నుండి 300 యూనిట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నమయ్య, నరసింహులు, చిన్న పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన,అనంతరం నూతనంగా నిర్మిస్తున్నటువంటి గ్రామ సచివాలయ పనులను పరిశీలించి, ఎన్నో సంవత్సరాలుగా మూతపడి ఉన్నా, రైల్వే అండర్ బ్రిడ్జినీ తనిఖీ చేసి త్వరలోనే ఈ దారి గుండా రాకపోకలు మరింత మెరుగపడే విధంగా యుద్ధప్రదికన పనులు చేపడతామని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో ఓజీ శ్రీనివాసులు రెడ్డి,సర్పంచ్ జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడండి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ కి జువారి సిమెంట్ ఫ్యాక్టరీ రైల్వే ట్రాక్ వెంబడి పిచ్చి మొక్కలను తొలగించి వాటి స్థానంలో వాతావరణ కాలుష్యానికి ఉపయోగపడు చెట్లను నాటించి పర్యావరణాన్ని కాపాడాలని వారు కోరారు. వారు కమిషనర్ కి వివరిస్తూ పిచ్చి మొక్కలు ఉండటం వల్ల పందులువిషపురుగుతిరుగుతూనివాశిత ప్రాంతవాసులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని వాటిని తొలగించి రైల్వే ట్రాక్ వెంబడి ఉన్న ఖాళీ స్థలాన్ని శుభ్రపరిచి చెట్లు నాటడం ద్వారా బాగుంటుందని జువారి సిమెంట్ ఫ్యాక్టరీయాజమాన్యంచర్యలుచేపట్టాలనిడిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్వి సుబ్బారెడ్డి సిపిఐ మండల కార్యదర్శి భవాని శంకర్, ఏఐటీయూసి రాధాకృష్ణ, సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



## భక్తుల సహకారంతో షిరిడి సాయిబాబా ఆలయంలో , అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదు రుగా కొలువై ఉన్నటువంటి శ్రీ శిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి మరియు ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకంతో ఈ ఆల యానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు, అన్నదాన ఉదయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాటాకు చప్పులకు భయపడరు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని వినాయక నగర్ లో బాబుతో నేను భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తిరుగుతూ టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను గురువారం జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఏ విధంగా పాలన సాగుతుందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబును దాదాపు 50 రోజులుగా జ్యుడీషియల్ రిమాండ్ లో ఉంచి బెయిల్ రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న, హెల్త్ బులిటెన్ ను బయటికి చెప్పకుండా అణగ తొక్కుతున్నారన్నారు. నారా భువనేశ్వరి కూడా నిజం గెలవాలంటూ బస్సు యాత్ర మొదలు పెట్టారన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా టిడిపి నేతలు, కార్యకర్తలు ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగుతు, తాటాకు చప్పులకు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ జయరాం రెడ్డి, రఫీ, చైతన్యకుమార్, సన్నా ,గౌస్, రెడ్డి భాష, తుంగ మోహన్, కొండారెడ్డి, శ్రీనివాసులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు చింతకుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు

దువ్వూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో నేడు శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారిణి కె.సమీరా పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనందు డాక్టర్ సమీరా మాట్లాడుతూ నేడు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు చింతకుంట గ్రామంలోని సచివాలయం 1నందు ఉదయం 9గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరో గ్య సురక్ష క్యాంపు జరుగునని డాక్టర్ తెలిపారు. ఈ క్యాంపుకు కడప రిమ్స్ హాస్పిటల్ నుంచి జనరల్ సర్జరీ ,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్లుహాజరవుతారనిడాక్టర్‌సమీరాతెలిపారు.కావునచింతకుంట1 సచివాలయ పరిధిలోని గ్రామాలప్రజలు ఈ క్యాంపును సద్వినియం చేసుకోవాలని ఆమె సూచించారు.

# రైతులకు పివిసి పైపులు 20000 వరకు సబ్సిడీ

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో మండల వ్యవసాయ అధికారి ఏవో రమేష్ రైతులకి పాడా నిధుల కింద సబ్సిడీలో పివిసి పైపులు రైతులకి ఇవ్వడం జరుగుతుందని ఏవో రమేష్ తెలియజేశారు. ఒక రైతుకి ఒక హెక్టర్కు నుండి రెండుహెక్టార్లవరకుపరిమితం ఉందని అన్నారు. 2/5 ఎకరాకు10000 రూపాయలు సబ్సిడీ అలాగే గరిష్టంగా ఐదు ఎకరాల వరకు 20000 సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని ఏ ఓ రమేష్ తెలిపారు.ఒక హెక్టార్కు అనగా(2.5 ఎకరాలకు) 2 ఇంచలు పైపులు 45 పైపులకు డి డి కట్టవలసి మొత్తం 10250రూపాయలు. అలాగే 2/5 పైపులు 30 పైపులు ఇస్తామన్నారు. డిడి కట్టవలసిన మొత్తం10400రూపాయలు.అలాగే 3 ఇంచల పైపులు 25 పైపులకు డిడి కట్టవలసిన మొత్తం 11000 రూపాయలు.అలాగే 4 ఇంచల పైపులు 20రైతులకుడిడికట్టవలసిన మొత్తం 12560రూపాయలు కట్టవలసి వస్తుందన్నారు. ప్రతి ఒక రైతు అప్లికేషన్ తో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్ కొత్తగా తీసినదిగా ఉండాలి. అలాగే 1 బి, ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, బోరు మోటర్ కొత్తగా కరెంట్ బిల్ కట్టినదిగా ఉండాలి, క్యాస్ట్ సర్టిఫికెట్, ( ఎస్సీ ఎస్టీ) పాస్పోర్టు సైజు ఫోటోలు 4 అప్లికేషన్ ఫిలప్ చేసిన తర్వాత డిడి తో పాటు 4 జిరాక్సు తెచ్చి చేయాల్సి ఉంటు ందిఅని అన్నారు.చివరితేదీ 26/10/2023 నుండి 31/10/2023వరకు డిడి అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుందనిఆయనఅన్నారు. రైతులు ప్రతి ఒక్క రూ అవసరంఉన్నరైతులుత్వరపడిడీడీలుతీసుకో వాలనిమండలవ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.

## తప్పుడు ఫిర్యాదులు చేస్తే క్రిమినల్ కేసులు : ఆర్డీవో రామకృష్ణారెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిజమైన ఓటులను తొలగించాలని ఎవరైనా ఏ పార్టీకి చెందిన వారైనా తప్పుడు ఫిర్యాదులు చేస్తే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాజంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణారెడ్డి తెలిపారు.గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఓటర్ల జాబితా పై ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శుక్రవారం ఓటర్లు జాబితా పబ్లికేషన్ చేస్తామని తెలిపారు జాబితాలను అన్ని పార్టీ నాయకులు సరిచూసుకొని ఇంకా ఎవరైనా ఓటర్లు తొలగించాల్సి ఉన్న చేర్చవలసి ఉన్న వాటిపై జనవరి 9వ తేదీ వరకు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేనసిపిఐ,సిపిఎంకాంగ్రెస్అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి దంపతులు

**రామాపురం మేజర్ న్యూస్ :**రాయచోటిమండలము దిగువ అబ్బవరం గ్రామనికి చెందిన చిట్టి వెంకటరమణ కుమారుని వివాహం బుధవారం జరిగింది,తన అభిమాననాయకుడుమాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి బుధవారం అందుబాటులో లేక వివాహానికి హాజరు కాలేకపోవడంతో నూతన వధూవరులు రామాపురం మండలములోని ద్వారకనాథ్ రెడ్డి స్వగృహంలో గురువారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యేగడికోటద్వారకనాథ్‌రెడ్డిదంపతులనుకలిసివారి ఆశీర్వాదం తీసుకున్నారు.



## సోషల్ ఆడిట్‌ను సక్రమంగా నిర్వహించాలి

– ఏడీఏ శ్రీలత



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి లోని గోర్లముది వీడు ,చిన్న మండెం మండలాల లోని కొత్తపల్లి ఆర్బీకే లలో గురువారం నిర్వహించిన ఈ- క్రాప్, గ్రామ సభలను మరియు సోషల్ ఆడిట్ లను సక్రమంగా నిర్వహించాలని ఏడీఏ శ్రీలత అన్నారు. పలు చోట్ల ఆర్బీకె లను ఆడిట్ లను తనిఖీ చేయడమైనది.రాయచోటి డివిజన్ లో రాయచోటి, సంబేపల్లి, చిన్నమండెం మరియు సుండుపల్లి మండలాల్లో ఖరీఫ్-2023 సీజన్ లో 29002 ఎకరాలలో పంటల సాగు ,ఈ క్రాప్ పూర్తిచేయుటం జరిగినది.అన్నారు. గ్రామాలలో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 26-10-2023 వ తేదీ నుండి 29-10-2023 వరకు ఈ క్రాప్‌ముసాయిదా జాబితాను సామా జిక తనిఖీ కొరకు ప్రదర్శించడ బడు తుంది,అన్నారు. గ్రామ సభలు కూడా నిర్వహించబడతాయ నీ. ఈ గ్రామసభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో వున్న రైతుల క్రాప్ నమోదు అన్నీ వివరములను సమగ్రముగా చదివి వినిపిస్తారు కావునరైతుభరోసా కేంద్రంలో సామా జిక తనిఖీ కొరకు ప్రదర్శించబడిన ముసాయిదా జాబితాను రైతు సోదరులు పరిశీలించి, అభ్యంత రములు ఏమైనా ఉన్నట్లైతే సవరణ కొరకు రైతు భరోసా కేంద్రములో వున్న వి.ఏ.ఏ/ వి.హెచ్.ఏ / వి.ఎస్.ఏ.లను సంప్రదించి అభ్యంతరములు వ్రాత పూర్వకముగా తెలియచేయ వలసినదిగా రైతులందరనికోరడమైనది.ఈ-క్రాప్ ఖరీఫ్ - 2023 సీజన్‌సవరణ కొరకు ఇది ఆఖరి అవకాశం. తుదిజాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులుచేర్పులు చేయబడవు కావున రైతులందరూ వారి వారి పంటలు సాగు చేసిన వివరాలను జాబితాలోపరిశీలించుకోవలసినదిగా కోరడమైనది. అని వారు తెలిపారు. ఆమెతోపాటు ఏవో దినకర్ వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజారక్షణ బేరి గోడపత్రాలు ఆవిష్కరించిన సిపిఎం నాయకులు

1న జరుగు బద్వేలు బహిరంగసభని జయప్రదం చేయండి : సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ స్థానిక సిఐటియు కార్యాలను నందు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్న రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విభజన హామీల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నేటికి అమలు కాలేదని, రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి విభజన హామీలు అమలు చేయకపోగా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందని, దేశంలో బిజెపి మత విద్వేషాలు రాజేస్తుందని, మైనార్టీలకు భద్రత లేకుండా పోతుందని, కార్మికుల హక్కులను కాలరాసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, రాష్ట్రాల హక్కుల్ని హరిస్తూ ఏకపక్షంగా నిర్ణయాలను రుద్దుతుందని, దేశంలో విద్యా, వైద్యం ప్రైవేటుకరించడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి అవి భారంగా మారాయని, ప్రభుత్వ రంగాన్ని ప్రజల ఆస్తుల్ని అంబానీ- ఆదానిలకు దోచిపెడుతుందని తద్వారా దేశంలో నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కార్పొరేట్ సేవలో తరిస్తూ కృష్ణపట్నం ,గంగవరం మేజర్ పోర్టులతో పాటు రాష్ట్ర ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని, రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా గాలికి వదిలేసి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తూ విద్యుత్తు స్మార్ట్ మీటర్ల పేరుతో, మోటార్లకు మీటర్ల పేరుతో, ఆస్తి పన్ను నుంచి చెత్త పన్ను వరకు అనేక భారాలు ప్రజలపై మోపు తున్నారని, నూతన విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రులు నామమాత్రంగా తయారవడంతో కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీకి సామాన్యులు బలైపోతున్నారని లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షన్ విషయంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని అంగన్వాడి, ఆశా, కాంట్రాక్ట్- అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాలన్నీ గాలికి ఎగిరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి ఏ లక్ష్యంగా సిపిఎం రాష్ట్రవ్యాప్తంగా ప్రజా రక్షణ భేరి పేరుతో రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర నిర్వహిస్తుందని ఈ బస్సు యాత్ర నవంబర్ 1 తేదీన బద్వేల్ పట్టణానికి చేరుకుంటుంది ఈ సందర్భంగా నాలుగు రోడ్ల సెంటర్లో జరిగే భారీ బహిరంగ సభలో బద్వేల్ పట్టణ ప్రజలు, అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్య మేధావులు, కళాకారులు,ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బహిరంగ సభలో పాల్గొని జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బద్వేల్ సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు పి.చాంద్ బాషా, పట్టణ కమిటీ సభ్యులు గిలక రాజు ఎస్.మస్తాన్ ,బి.కోడూరు మండల కార్యదర్శి ఆర్.ఓబయ్య, సిపిఎం నాయకులు జి.రెడ్డప్ప ,జి.వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
27 అక్టోబర్ 2023

# మద్యం మాఫియా అంతా వైకాపా నాయకుల చేతుల్లోనే

### ప్రభుత్వ అక్రమాలను బయటపెడతాం – మద్యం అధిక ధరలతోనే ప్రభుత్వ ఆదాయం



**పులివెందుల మేజర్ న్యూస్** : రాష్ట్రంలో మద్యం మాఫియా అంతా వైకాపా నాయకుల చేతుల్లోనే కలదని, మద్యం అధిక ధరల అమ్మకం ద్వారానే ప్రభుత్వ ఆదాయమని, కేంద్రం అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందని కచ్చితంగా వైకాపా ప్రభుత్వ అక్రమాలను బయటపెట్టి ప్రజాక్షేత్రంలో నిర్దోషిగా నిలుపుతామని బిజెపి రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ నాయుడు పేర్కొన్నారు. పులివెందులలో స్థానిక విజయ గార్డెన్ నందు బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాకమునకు ఆయన పాదయాత్రలో ముఖ్యమంత్రి ఎన్నో చెప్పారని అవి ఏమి పాటించలేదని. ప్రభుత్వం వచ్చిన నెలలోనే కడపలో ఉక్కు ఫ్యాక్టరీ కి సంబంధించి సీఎం శంకుస్థాపన చేశారని, జిల్లాకు ఫ్యాక్టరీ రావడం ఎంతో సంతోషించామని త్వరలోనే ఫ్యాక్టరీ పూర్తయి నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎంతో ఆశించామని, కానీ నాలుగేళ్లు పైబడి అవుతున్న కాంపౌండ్ వాల్ కూడా పూర్తి కాకపోవడం దారుణమని. పులివెందుల కు ఎమ్మెల్యేగా పోటీ చేసి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న ప్రజల మేలు కోసం, జీవన విధానం మెరుగుపడేందుకు ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, రైతులకు ఎక్కడ కూడా ఈ ప్రభుత్వం మేలు చేసిన దాఖలు లేవన్నారు, ప్రగతి లేదు, అభివృద్ధి లేదు, పారిశ్రామిక రంగంగా ఏమీ లేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో కూడా ఒక ఇండస్ట్రీని తీసుకువచ్చి దాని పరిపూర్ణంగా చేసింది ఏమీ లేదని. గండికోట రిజర్వాయర్లో 25 టీఎంసీలు నీరు ఉన్న ఆ నీటిని కెనాల్ ద్వారా తీసుకువచ్చి లక్ష నీరు అందించవచ్చునని అలా ఇవ్వలేక పోవడం దురదృష్టకరమని. లక్ష ఎకరాల వారికి డ్రిప్ పరికరాలు కూడా అందించలేకపోయారు. విదేశం నుండి ఒక రెడ్డి వచ్చి మొత్తం లిక్కర్ స్కామ్ ని అంతా ఆయన చేతిలో పెట్టుకొని నడిపిస్తున్నారని. మైనింగ్ వల్ల ఎంతో దోచుకుంటున్నారని రోడ్లు వేయాలంటే నాయకులకు వాటాలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఒక చిత్తూరు జిల్లా నే 90 కోట్ల రూపాయలు ఇసుక మీద ఆదాయం రాగా వారు ప్రభుత్వానికి 9 కోట్లు మాత్రమే చెల్లించారని మిగతా 81 కోట్లు సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా, పవర్ సంబంధించి ఎంతో స్కాములు కూడా జరిగాయని, పవర్ ,లిక్కర్, మైనింగ్ సంబంధించి త్వరలోనే ఈడి, సిబిఐ ఎంక్వయిరీలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా జరిగే అవకాశాలు కూడా మెండుగానే ఉన్నాయని. రిజర్వాయర్లకు సంబంధించి, కెనాలకు సంబంధించి, భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే వారికి డబ్బులు ఇచ్చి ఉంటే రైతన్నలకు ఎంతో ఉపయోగపడేవని, అలా కాకుండా నాలుగేళ్ల తర్వాత వారికి ఇవ్వడం వల్ల వారికి నష్టమే జరిగిందని లాభం ఏం చేకూర్చలేదన్నారు. లిక్కర్ వైకాపా నాయకులు తయారు చేసి, వారే గవర్నమెంట్ షాపుల్లో తయారుచేసిన సొంత బ్రాండ్లను అమ్ముతున్నారని, అంతేకాకుండా అందులో మన జిల్లాకు సంబంధించిన వారు కూడా భాగస్తులుగా కొనసాగుతున్నారని, త్వరలోనే వీళ్ళందరి భరతం పట్టడం ఖాయమని ఆయన అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పవర్ కు సంబంధించి యూనిట్ కు అధికంగా వసూలు చేస్తున్నారని, మా ప్రభుత్వం వస్తానే వాటిని పూర్తిగా తగ్గిస్తామని చెప్పడం జరిగిందని, ఇప్పుడు చూస్తే యూనిట్ రేట్ అంతకన్నా అధిక మొత్తంలో కలదని, ఈ ప్రభుత్వ పరిపాలనలో రైతులు పూర్తిగా ఇబ్బందులే పడ్డారని, అంతేకాకుండా గవర్నమెంట్ మద్యం షాపుల్లో డిజిటల్ కరెన్సీని ఎందుకు తీసుకోవడం లేదని. ఇలా ఈ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమీ లేదని త్వరలోనే వైకాపా ప్రభుత్వ అక్రమాలను పూర్తి వివరాలతో ప్రభుత్వం ఉంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, భాను ప్రకాష్, మహేశ్వర్ రెడ్డి, సుష్మ ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వరి పంటకు సోకిన ఎరుపు ,తెల్ల మచ్చ తెగుళ్లు...నష్టాల బారిలో రైతన్నలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని రాచెరువు ఇతర చెరువుల కింద సుమారు 4000 ఎకరాలు పైగా వరి పంట రైతులు వేశారు. ఒక్కో ఎకరాకు పెట్టుబడి కింద సుమారు 25 వేల నుండి 30 వేల వరకు ఖర్చు చేశారు. అయితే ఇంతవరకు పంట చాలా పచ్చగా ఉండి ఎదుగుదలకు వచ్చే సమయానికి, ఎరుపు మచ్చ మరియు మచ్చ తెగులు రావడంతో రైతు గుదేలు పడ్డాడు. ఇందులో భాగంగా చెన్నారెడ్డి పల్లె రైతులు ఈ తెగులు నివారణకు ఇలాంటి మందులు వేయాలా అని తెలియక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఈ విషయంపై వెంటనే వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని గ్రామాలలోకి వెళ్లి పంటను పరిశీలించి, పంటలకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. సచివాలయాలకే వ్యవసాయ అధికారులు, పరిమితం కాకుండా రైతులు దగ్గరికి వెళ్లి రైతులకు కావలసిన సూచనలు ఇవ్వాలని వారు కోరారు. పై నుండి వర్షాలు రాకపోవడంతో ఈ సంవత్సరం పంటలు పండించడం చాలా కష్టంగా ఉంటుందని రైతులు ఆవేదన చెందు తున్నారు. ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎకరా



కులక్షరూపాయలు చొప్పున ఇన్సూరెన్స్, పంట నష్టపరిహారం ఇస్తే కానీ రైతులుబ యటపడలేరని అన్నారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి పల్లె ఆదర్శ రైతు, రామ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, రామ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

# సేవ దృక్పథం కలిగిన వ్యక్తి గౌతమ్ రెడ్డి

### సమాజానికి మేలు చేసిన వారికి ప్రోత్సాహం – ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రశంస



**రాజుపాళెంమేజర్ న్యూస్:** సమాజానికి మేలు చేసిన వారిని ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన వైకాపా మండల యువ నాయకుడు గౌతమ్ రెడ్డిని ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభినందించారు గురువారం రాజుపాళెం మండలం టంగుటూరు గ్రామంలో సచివాలయం భవనాన్ని ఎమ్మెల్యే రాచమల్లు ప్రారంభించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రామంలో ప్రజల కోసం పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడి కేంద్రం ఆయాలకు గౌతమ్ రెడ్డి అందించిన చీరలను ప్రోత్సాహాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మార్చు ఫాస్ట్ కోసం స్కూల్ యూనిఫామ్ హుస్సేన్ భాష ఆటో కొనుగోలుకు 50, వేలు ఆ గ్రామానికి చెందిన పేద మహిళ వెలవలి లక్ష్మి వివాహ ఖర్చులకు 30 వేలు అందించారు ప్రజలకు సేవ చేయడమే కాదు గ్రామ వైకాపా పార్టీ సమర్థవంతంగా నడిపించే వ్యక్తిగా గౌతమ్ రెడ్డిని గుర్తించామని ఎమ్మెల్యే రాచమల్లు అన్నారు .గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో టంగుటూరు గ్రామానికి చెందినథని రెడ్డి భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ముక్కర్ల నరసింహారెడ్డి, బాలయ్య పల్లె బాబు కుటుంబాలు టిడిపి నుంచి వైకాపా పార్టీలో ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో చేరారు





రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : గురువారం సాయంత్రం ఆర్ఆర్ కాంప్లెక్స్ నందు రాఘవరాజపురం కు చెందిన మల్లు రాజమోహన్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఓజి శ్రీనివాసులురెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,సర్పంచ్ హరిక్రిష్ణ రెడ్డి, శివారెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి,రమణారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కే.వి సతీమణి పెద్దకర్మకు హాజరైన ఎంఎల్ఏ, జెడ్పీ ఛైర్మెన్, మండల వైసీపీ ఇంచార్జి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని భాకరాపేట సమీపంలోని బెటాలియన్ ఫంక్షన్ హాల్ నందు సీనియర్ వైసీపీ నాయకులు మరియు మాజీ సర్పంచ్ కె.వెంకటసుబ్బయ్య (కే. వి ) సతీమణి పెద్దకర్మకు గురువారం హాజరై చిత్రపటానికి రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, సిద్ధవటం మండల ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి లు పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల వద్ద ఈనెల 28,29న పంటల ఇ క్రాఫ్ ముసాయిదా జాబితా

**రామాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని2023 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి పంటలకు పూర్తిచేసిన ఇ క్రాఫ్ ముసాయిదా జాబితా మండలంలోని ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల వద్ద ఉంచడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నాగమణి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్ సీజన్లో 6388 ఎకరాలలో పంటల సాగు, ఇ క్రాఫ్ నమోదు పూర్తి చేయడం జరిగిందని ఈ జాబితాను ఈనెల 28 నుండి 29 వరకు ఇ క్రాప్ ముసాయిదా జాబితా సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించబడుతుందని గ్రామ సభలు కూడా నిర్వహిస్తారన్నారు ఈ గ్రామ సభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో ఉన్న రైతుల ఇ క్రాఫ్ నమోదు వివరములను సమగ్రంగా చదివి వినిపిస్తారు. కావున రైతులందరూ రైతు భరోసాకేంద్రాలకువద్దకువెళ్లి ముసాయిదా జాబితా పరిశీలించి అభ్యంతరాలు ఉంటే సవరణ కొరకు రైతు భరోసా సిబ్బందికి సంప్రదించి అభ్యంతరాలను రాత మూలకంగా తెలియజేయాలని ఆమె కోరారు ఇ క్రాఫ్ 2023 ఖరీఫ్ సీజన్ సవరణ కొరకు ఇదే ఆఖరి అవకాశమని తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు చేర్పులు చేయబడవని ఆమె తెలిపారు.

## ఖరీఫ్-2023 సీజన్ లో 3907.8 ఎకరాలలో పంటలసాగు

**పుల్లంపేట మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలంలో ఖరీఫ్–2023 సీజన్ లో 3907.8 ఎకరాలలో పంటల సాగు క్రాప్ పూర్తి చేయుటం జరిగినది. మండలంలోని గ్రామాలలో అన్ని రైతు భరోసా కేంద్రాలవద్ద ఈ నెల 26– వ తేదీ నుండి 29 వరకు ఈ క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించడబడుతుంది, మరియు గ్రామ సభలు కూడా నిర్వహించబడతాయి. ఈ గ్రామసభలలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ముసాయిదా జాబితాలో వున్న రైతుల పంట నమోదు అన్నీ వివరములను సమగ్రముగా చదివి వినిపించడం జరుగుతుంది. కావున రైతు భరోసా కేంద్రంలో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించబడిన ముసాయిదా జాబితాను రైతు సోదరులు పరిశీలించి, అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లైతే సవరణ కొరకు రైతు భరోసా కేంద్రములో వున్న విఏఏ / విహెచ్‌లను సంప్రదించి అభ్యంతరములు వ్రాతపూర్వకముగా తెలియచేయ వలసినదిగా రైతులందరకితెలియచేయడమైనది. ఈ–పంట ఖరీఫ్ – 2023 సీజన్ సవరణ కొరకు ఇది ఆఖరి అవకాశం. తుది జాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులుచేర్పులుచేయబడవు అని తెలియచేయడమైనది. అన్ని పుల్లంపేట మండల వ్యవసాయశాఖ ది కారి కృష్ణ చైతన్య ఒక ప్రకటన లో తెలిపారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
27 అక్టోబర్ 2023



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణం లో గురువారం సాయంత్రం రాజ్ కన్వెన్షన్ నందు బాలి రెడ్డి పల్లి పంచాయతీ ఇందిరా నగరం కు చెందిన ఎక్స్ ఎంపీటీసీ గురు ప్రసాద్ కుమార్తె ఎం శ్రీలత డిఎస్పి(కదిరి)%డ%పి.ధీరజ్ ఎఫ్ఆర్ఓ (చిట్వేల్) ల వివాహ రిసెప్షన్కు హాజరై ,నూతన వధూవరులను ,వైఎస్ ఆర్ కడపజిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డి , వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్ర,సీ హెచ్ రమేష్, సుధాకర్ రాజు దొంతి రెడ్డి రాజారెడ్డి రమణారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రిపురం మండల బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా నల్లయ్య



**సింహాద్రిపురం మేజర్న్యూస్ :** కొరటాల నల్లయ్య సింహాద్రిపురం మండలం బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా నియమించడం జరిగినది. ఈ సంద ర్భంగా నల్లయ్య మాట్లాడుతూ బిజెపి పెద్దలు నాపై నమ్మకం ఉంచి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడుగా నియమించినందుకు ముందుగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేస్తూ,పార్టీకితనవంతుగా కృషి చేసేందుకు సహకరిస్తామని వారు తెలియజేశారు.బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుకోడి మూరి శ్రీరాములుసింహాద్రిపురంసీనియర్నాయకులుబిజెపిలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు

## శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాంబ దేవికి పూజలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజారులో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవాంబ దేవి అలంకారంలో ఆర్యవైశ్యులపూజలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉభయదారులు పాల్గొని అమ్మవారికివిశేషమైన పూజలు నిర్వహించారని, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్బాబుతెలిపారు.కార్యక్రమంలోనలుమూలలు నుంచి భక్తులు తండోపతండాలుగావచ్చిఘనంగాపూజలులోభక్తులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. భక్తులకు ఉభయ దారులు తీర్థప్రసాదాలను అందజేశారు.



## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి మండలం,కొత్తఇండ్లు గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ ఆసియ బేగం ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం జరిగింది.గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ముంగిటకు తీసుకు వచ్చి వారికి ఉచిత వైద్యం అందిస్తున్నారని వెల్లడించారు.నేరుగా డాక్టర్లు ప్రజల ఇంటి వద్దకే వచ్చి రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అనారోగ్యాన్ని దూరం చేసుకోవాలని కోరారు.అనంతరం ఎంపీడీవో భాను ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ప్రజారోగ్యం కోసం ప్రజలకు విస్తృత అవగహన కల్పించి,విజయవంతంగాఈకార్యక్రమంఅమలు చేయడం జరుగుతోందన్నారు.మండల మాజీ కో-ఆప్షన్ ఇస్మాయిల్,వైకాపా యువ నాయకులు ఇర్ఫాన్,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట వద్ద ప్రధాన రహదారి లో తిరుపతి నుంచి సంజీవపురంకు వెళ్తున్న పట్నం రఘురాం రెడ్డి మోటార్బైక్ గురువారం అదుపుతప్పి స్పీడ్ కంట్రోలింగ్ బారికెడ్లను ఢీ కొట్టి క్రిందపడిపోయాడు. రఘు రాంరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి.హుటాహుటిన రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ కు తరలించారు.

## ఎవరు అనాథలు కాదంటూ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ భరోసా



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో చాగలమర్రికి చెందిన బాలు (45) అనే వ్యక్తి అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించగా హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ రావుని సంప్రదించగా బంధువులు ఎవరు లేకపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగాఅంతిమసంస్కరణలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులుభార్గవ్సాయి,కే.సుమన్బాబు,డి.శ్రీరామ్,భాస్కర్,రాఘవ, గవర్నమెంట్ హాస్పిటల్సిబ్బంది రవి తేజ, వరాలు, గంగాధర్, విజయ్ పాల్గొన్నారు.

## పసుపులేటి హరిప్రసాద్ ను కలిసిన శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులుగురువారంమర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత,దారం హరిప్రసాద్,కోటకొండ చంద్రశేఖర్లు పసుపులేటి హరిప్రసాద్ ను కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ మదన పల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమాన్ని విస్తృ తంగా నిర్వహిస్తున్నామని,జనసేన సిద్ధాంతాలను,పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలకు ఉపయో గపడే కార్యక్రమాలపై కొన్ని సలహాలు, సూచనలు హరిప్రసాద్ ఇచ్చార న్నారు.మున్ముందు జనసేన పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నియోజకవర్గంలో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించినట్లు తెలి పారు.ఆయన సూచనల మేరకు మదనపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని శ్రీరామ రామాంజనేయులు స్పష్టం చేశారు.

## ఆకట్టుకున్న కళాజాత




**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళాజాత ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బ్యాంకులకు సంబంధించిన డిపాజిట్ల లావాదేవీలు, వివిధ రకాల రుణాలు తదితర అంశాలకు సంబంధించి పథకాలపై కళాకారులు ఆలపించిన గేయాలు అక్కడి ప్రజలను రంజింప చేశాయి. అనంతరం ఏపీజీబీ క్షేత్రస్థాయి అధికారులు శశిధర్, ఉమామహేశ్వరి, అసిస్టెంట్ మేనేజర్ మాధవిలు మాట్లాడుతూ అన్ని రకాల రుణాలను అందించడంలో తమ బ్యాంకు ముందంజలో ఉందన్నారు. అలాగే డిపాజిట్లపై కూడా అన్ని బ్యాంకులు కంటే తమ బ్యాంకు అధిక వడ్డీ చెల్లిస్తుందన్నారు. మరెన్నో విశిష్ట పథకాలను ప్రవేశపెట్టిన తమ బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మెప్మా సి ఓ నాయుడు, ఆర్ పి పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కళాశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



**ప్రొద్దుటూరు మేజర్న్యూస్ :** స్థానిక కొర్రపాడు రోడ్డులోని గురువారం వైయస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల 2017-21 బ్యాచ్ కు చెందిన కంప్యూటర్ సైన్స్ పూర్వ విద్యార్థులు తమ కళాశాలకు 55 వేల రూపాయల విలువైన ఎయిర్ కండీషనర్, 2018-22 బ్యాచ్ కు చెందిన కంప్యూటర్ సైన్స్ పూర్వ విద్యార్థులు 45 వేల రూపాయల విలువైన ఎల్.సి.డి. ప్రొజెక్టరు, స్క్రీన్ న్ను కంప్యూటర్ సైన్స్ విభాగానికి గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి.నాగరాజు మాట్లాడుతూ ఇదే విధంగా అన్ని విభాగాల విద్యార్థులు స్థాయిలో స్థిరపడిన తర్వాత విద్యనభ్యసించిన కళాశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించినప్పుడే కళాశాల పురోగతి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ప్రదీప్ కుమార్ రెడ్డి, డిపార్టుమెంటు అసోసియేట్ ప్రొఫెసర్డాక్టర్ఎస్.కిరణ్,సిబ్బందివిద్యార్థులలో సేవాదృక్పదమును పెంపొందించి, డిపార్టుమెంట్నుఉన్నతస్థాయికితీసుకెళుతున్నందుకు వారిని అభినందించారు

## జాతీయ రహదారి నిర్మాణం హైవే అలైన్మెంట్ ప్రకారమే నిర్మించాలి

- ఎన్.హెచ్ డీఈని కలిసిన సిపిఐ నాయకులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట జాతీయ రహదారి నిర్మాణం,హైవే అథారిటీ ఇచ్చిన అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణం చేయాలని,అమ్మచెరువు మిట్ట ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని మిట్ట ప్రాంతాన్ని ఎక్కువ తగ్గించకుండా,అమ్మచెరువు మిట్ట దిగువన రోడ్డును ఎత్తు పెంచాలని ఎన్.హెచ్ డీఈకి సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ అమ్మచెరువు మిట్ట ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతుందని,ఈ ప్రాంతంలో రహదారి మలుపు తిప్పడం సరైంది కాదన్నారు.ఈ ప్రాంతంలో హైవే అథారిటీ వారు ఇచ్చిన మార్కింగ్ ప్రకారం రోడ్డు నిర్మాణం చేయలేదని,ఈ ప్రాంతంలో రోడ్డు మలుపులు తిరిగితే వాహనదారులకు ప్రమాదమని,ఈ మలుపులు తొలగించకుండా రహదారి నిర్మించడం సరికాదని ఎన్.హెచ్ డిఈని కలిసి మాట్లాడడం జరిగిందన్నారు.రహదారి అలైన్మెంట్ రూట్ మ్యాప్ ప్రకారమే రోడ్డు నిర్మాణం జరుగుతుందని,అలైన్మెట్ మార్చడానికి ఎవరికి అథారిటీ లేదన్నారని,ఆ ప్రాంతంలో అలైన్మెంటుకు విరుద్ధంగా జాతీయ రహదారి నిర్మాణం జరగడానికి వీలు లేదని వెంటనే సమస్యను పరిశీలించి పరిష్కరిస్తానన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కోన భాస్కర్, సుధాకర్ నాయుడు,రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

